WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
సోమవారం 28 జులై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 210
పేజీలు: 08 | వెల: రూ.2:00



## కారడవిలో దారితప్పిన ఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు

తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దు ములుగు జిల్లాలోని జలపాతాల సందర్శనకు వెళ్లిన ఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు కారడవిలో దారి తప్పారు.. కాకులుదూరని కారడివిలో చిక్కుకొని వర్షంలో దిక్కు తోచని స్థితిలో హాహాకారాలు చేశారు.. ఆరు గంటలకు పైగా అడివిలో చిక్కుకున్న ఆ విద్యార్థులు.. చివరకు పోలీసులు, అటవీశాఖ సిబ్బంది సాహసంతో సురక్షితంగా బయటపడ్డారు..

మిగతా 2 లో..



## సిట్ విచారణకు రాలేను

### బండి సంజయ్ అధికారులకు సమాచారం

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ విచారణకు సమయం కోరారు కేంద్రమంత్రి బండి సంజయ్. పార్లమెంట్ సమావేశాల కారణంగా సోమవారం విచారణకు రాలేనని సిట్‌కు బండి సంజయ్ లేఖ రాశారు. పార్లమెంట్‌లో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ కారణంగా ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు హాజరుకాలేకపోతున్నానని లేఖలో బండి సంజయ్ పేర్కొన్నారు. అయితే త్వరలోనే సిట్ విచారణకు హాజరయ్యే తేదీ వెల్లడిస్తానని లేఖ

మిగతా 2 లో..

# బీసీలకు న్యాయం చేసేది కేసీఆర్ ఒక్కరే

### కాంగ్రెస్ బెదిరింపులతో పరిశ్రమలు తరలిపోతున్నాయి

### కేసీఆర్ హయాంలో కార్మికుల కోసం షెడ్లు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



గతంలో బీసీలకు న్యాయం చేసింది, రేపు కూడా వారికి ప్రాధాన్యత ఇచ్చేది కేసీఆర్ మాత్రమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పరకాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేటీఆర్ మహిళలకు కుట్టు మిషన్లు, కేసీఆర్ కిట్లు పంపిణీ చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన మెజారిటీలతో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సెట్ అవుతారని చెప్పారు. 'దేశంలోనే అతిపెద్ద కాకతీయ టెక్స్ టైల్ పార్క్ లో 25000 మందికి ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన కీటెక్స్ సంస్థను కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారు. వారు చెప్పిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలన్న కాంగ్రెస్ బెదిరింపులతో పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలి పారిపోయే పరిస్థితి దాపురించింది. కాకతీయ టెక్స్ టైల్ పార్కులో కాలువ నిర్మాణానికి జనవరిలో రూపొందించిన 137 కోట్ల అంచనాలు కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల ధనదాహంతో 297 కోట్లకు పెరిగింది. కాలువ నిర్మాణం పేరుతో వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు 167 కోట్లు దోచుకోవాలనుకున్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు కు పరిశ్రమలను తెప్పించి యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని బీఆర్ఎస్ అనుకుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దాన్ని నిలువు దోపిడి చేసే కుట్రలు చేస్తున్నారు. ప్రశ్నించకపోతే కాంగ్రెస్ నేతలు చేస్తున్న దోపిడీ ఆగదని, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో వారి అక్రమాలపై నిలదీస్తాం' అన్నారు కేటీఆర్. ప్రతీ ఆడబిడ్డకు తెలంగాణలోని ప్రభుత్వం 50 వేలు బాకీ ఉన్నది. చారాణ కోడికి బారాణ మసాలా అన్నట్టు స్వయం సహాయక బృందాలకు 3000 కోట్ల రూపాయలకు బదులు రేవంత్ ప్రభుత్వం కేవలం 300 కోట్లు ఇచ్చి సంబరాలు చేసుకోవాలంటోంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు సమ్మక్క- సారక్క, రాణి రుద్రమ వారసురాళ్లయిన వరంగల్ ఆడబిడ్డలు కర్రు కాల్చి వాత పెట్టాలి. మొన్న పార్లమెంటు ఎన్నికలప్పుడు రైతుబంధువేసి

మిగతా 2 లో..



## డ్రాగా ముగిసిన మాంచెస్టర్ టెస్ట్..

రెండవ ఇన్నింగ్స్‌లో భారత ఓపెనర్లు శుభమన్ గిల్ (103), కేఎల్ రాహుల్ (87) అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును ఆదుకున్నారు. ముఖ్యంగా వీరిద్దరూ నాలుగో రోజు ఆటను పూర్తి రెండు సెషన్ల పాటు నిలదొక్కుకొని బ్యాటింగ్ చేశారు. ఇది భారత శిబిరంలో ఆశలు రేకెత్తించింది. అయితే, ఐదో రోజు ఆటలో వారి నిష్క్రమణ తర్వాత, రవీంద్ర జడేజా (107 నాటౌట్), వాషింగ్టన్ సుందర్ (101 నాటౌట్) కూడా అద్భుతమైన అర్ధసెంచరీలు చేసి జట్టును డ్రా దిశగా నడిపించారు.

7 లో

## సీఎం రమేష్ చేసిన వ్యాఖ్యల్లో నిజం ఉంది



- పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి ప్రయత్నాలు
- సీఎం రమేష్ సవాల్‌కు కేటీఆర్ సమాధానం చెప్పాలి
- చర్చకు డేట్, టైం ఫిక్స్ చెయ్ కేటీఆర్
- కేటీఆర్‌పై సీఎం రమేష్ వ్యాఖ్యలు నిజమే
- కేసీఆర్ నిరాకరిస్తే టికెట్ సైతం ఇప్పించాడు
- బండి సంజయ్ సంచలన ఆరోపణలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై బీజేపీ ఎంపీ సీఎం రమేష్ చేసిన వ్యాఖ్యల్లో నిజం ఉందన్నారు

మిగతా 3 లో..

## నేటినుంచి పార్లమెంట్‌లో ఆపరేషన్ సిందూర్‌పై చర్చ

### 16 గంటలపాటు చర్చ జరిగే అవకాశం!

### ఎంపీలకు విప్ జారీ చేసిన అధికార, ప్రతిపక్షాలు!

### ఉభయ సభల్లో వాడీవేడిగా చర్చ జరిగే అవకాశం



ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు పార్లమెంట్ వేదిక కానుంది. సోమవారం నుంచి 2 రోజులపాటు ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు మోదీ సర్కార్ సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. ఉభయసభల (లోక్ సభ, రాజ్యసభ) సభ్యులు తప్పనిసరిగా సభలకు హాజరుకావాలని స్పష్టం చేశాయి. ముఖ్యంగా కాంగ్రెస్ తమ పార్టీ నేతలంతా కచ్చితంగా 3 రోజులపాటు చర్చలకు హాజరుకావాలని విప్ జారీ చేసింది. ప్రతిపక్షాలు లేవనెత్తిన డిమాండ్లపై కేంద్రం సానుకూలంగా స్పందించింది. దీనితో సోమవారం నుంచి లోక్‌సభ కార్యకలాపాలు సజావుగా సాగుతాయో, లేదో చూడాలి. బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రతిపక్షాలు ప్రతిరోజూ ఆందోళన చేస్తున్నారు. దీనితో పార్లమెంటు ఉభయ సభలు వరుసగా వాయిదా పడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే


మిగతా 2 లో..

## ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత అరెస్ట్

### నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తింపు ఘటన వివరాలు వెల్లడించిన డీసీపీ

భర్త వీర్యానికి బదులు వేరే వ్యక్తి వీర్యంతో ఐవీఎఫ్ చేసిన సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్‌లోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ కేంద్రం నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత,

మిగతా 2 లో..



## అందరూ ఆపరేషన్ సిందూర్ ను ప్రశంసిస్తున్నారు

- శత్రువులకు భారత్ సేఫ్ కాదని నిరూపించింది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- చోళుల కాలం నాటి శివాలయాన్ని సందర్శించిన ప్రధాని
- స్పేస్ రంగంలో 200లకు పైగా స్టార్టప్‌లు
- మన్ కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

భారతదేశం– తన సార్వభౌమాధికారంపై దాడి జరిగితే, ఎలా స్పందిస్తుందో ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి చూపించిందని ప్రధాని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ దేశవ్యాప్తంగా కొత్త ఆత్మవిశ్వాసాన్ని సృష్టించిందని, దీని ద్వారా భారత్ బలం ప్రపంచానికి తెలిసిందని ఆయన అన్నారు. భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకునే శత్రువులకు, ఉగ్రవాదులకు

మిగతా 2 లో..

## ఎరువులను దళారులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు

### 2.5 లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా ఇచ్చాం

### దళారులను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది

### ఎరువుల కొరతపై మంత్రి తుమ్మల చర్చకు సిద్ధమా?

### బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు సవాల్



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఇతరులపై నిందులు వేస్తోందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. ఎరువులను దళారులు బ్లాక్ మార్కెట్‌కు తరలించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆరోపించారు ఆదివారం ఆయన గద్వాలలో పర్యటించారు. గద్వాల ప్రజలతో తనకు విశేషమైన అనుబంధం ఉందని అన్నారు. గతంలోనే అనేకసార్లు గద్వాలను

మిగతా 3 లో..

## మానసాదేవి ఆలయంలో తొక్కిసలాట

### ఆరుగురు మృతి, పలువురికి తీవ్రగాయాలు



ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ ప్రఖ్యాత మానసా దేవి ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఒక్కసారిగా భక్తుల రద్దీ పెరగడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు ఈ ప్రమాదంలో 25 మందికి పైగా తీవ్ర గాయాల పాలయ్యారు. వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే ప్రమాద ఘటన చూస్తే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇక ఘటన

మిగతా 2 లో..

# కొండాపూర్‌లో రేవ్ పార్టీ

### భగ్నం చేసిన పోలీసులు

### 9 మంది అరెస్ట్, డ్రగ్స్ స్వాధీనం

భాగ్యనగరంలోని కొండాపూర్‌లో జరుగుతున్న రేవ్ పార్టీని పోలీసులు భగ్నం చేశారు. సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో రేవ్ పార్టీ నిర్వహిస్తుండగా పక్కా సమాచారంతో పోలీసులు ఆకస్మికంగా దాడిచేశారు. ఏపీకి చెందిన 9 మందిని అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుంచి ఆరు కార్లు, మత్తు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. రేవ్ పార్టీలో పాల్గొన్న వారు మంగళగిరి, విజయవాడ, కాకినాడ, రాజమండ్రికి చెందినవారిగా పోలీసులు గుర్తించారు. అశోక్‌నాయుడు అనే వ్యక్తి ఈ రేవ్ పార్టీ నిర్వహించినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. మొత్తం 11 మందిపై ఎక్సైజ్ శాఖ పోలీసులు కేసు నమోదు చేశారు. పార్టీ జరిగిన చోట పెద్ద ఎత్తున డ్రగ్స్ లభ్యమయ్యాయి. రెండు కేజీల గంజాయితో పాటు 50 గ్రాముల కుష్ డ్రగ్, 11.5 గ్రాముల మ్యూజిక్ మష్రుమ్, 1.9 గ్రాముల మరో మత్తు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను

మిగతా 2 లో..



# సంపాదకీయం

## కారిడార్లకు కేంద్రం మొండిచేయి

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా? అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా? ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలనుపీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు...గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు.కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమమెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాదించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న విక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాఆలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్‌తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడంలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరు–రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళు ్లగా ప్రతి బడ్జెట్‌లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండింగ్‌లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్,నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడంలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు. తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్.. తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి. ఇక్కడ కాంగ్రెస్ ఉన్నా, రేపు బిజెపి వచ్చినా అభివృద్ధి జరగాలి.

# బీసీలకు న్యాయం చేసేది
# కేసీఆర్ ఒక్కరే

మొదటిపేజీ తరువాయి..

ఇప్పుడు పంచాయతీ ఎలక్షన్స్ ఉన్నాయని మళ్లీ రైతుబంధు వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ కండువా కప్పుకుని మీ ఇంటికి వచ్చే బీఆర్ఎస్ క్యాడర్ ను కేసీఆరే వచ్చిండని భావించి కడుపులో పెట్టుకొని ఆశీర్వదించండి. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రభుత్వం జనవరిలోనే ఎరువులు కొని బఫర్ స్టాక్ చేసుకునేది. అందుకే ఆయన సిఎంగా ఉన్నన్ని రోజులు యూరియా దుకాణాల ముందు లైన్లో చెప్పులు, ఆధార్ కార్డులు కనిపించలేదు. టైంకి ఎరువులు, విత్తనాలు, యూరియా ఇవ్వలేని రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రికి పదవిలో ఉండే అర్హత లేదు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తానని రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నాడు. పరకాల నియోజకవర్గంలో ఇండ్లు నిర్మించుకున్న 3 వేల మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సతాయిస్తున్నది. లబ్ధిదారుల తరపున పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి కోర్టుకు పోతే, న్యాయస్థానం చెప్పినా కూడా రేవంత్ ప్రభుత్వం స్పందించడం లేదు. 3000 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు న్యాయం జరిగేదాకా పోరాడుదాం. అసెంబ్లీలో కొట్లాడుతాం.తెలంగాణ షాన్ గా ఉన్న ఆజం జాహీ మిల్లు సమైక్య పాలనలో మూతపడింది. నాటి సమైక్య పాలకులు ఆజం జాహి మిల్లు భూములను అడ్డుకి పావు సేరు అమ్ముకున్నారు. ఆజం జాహి మిల్లు మూతపడడంతో వరంగల్ జిల్లాలోని పద్మశాలీలు బతుకుదెరువు కోసం భీమండి, సూరత్, షోలాపూర్, వలస పోయారు. అలా వలస పోయిన వాళ్లందర్నీ స్వరాష్ట్రంలో తిరిగి వెనక్కి తెప్పించుకుంటామని ఉద్యమ కాలంలో కేసీఆర్ గారు చెప్పారు. అందుకు అనుగుణంగానే తెలంగాణ వచ్చాక ఇదే వరంగల్ గడ్డపై 1500 ఎకరాల్లో భారత దేశంలోనే అతిపెద్ద కాకతీయ టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ చిత్తశుద్ధి, పట్టుదల, నిజాయితీ కారణంగా కేరళకు చెందిన కీటెక్స్ సంస్థ 2400 కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టింది. దాంతో పాటు యంగ్ వన్ అనే కొరియా సంస్థ, గణేష్ ఎకో అనే బొంబాయి సంస్థ కూడా పెట్టుబడులు పెట్టడంతో 2022–23 నాటికి ఒక టెక్స్ టైల్ పార్క్ లో ఒక యూనిట్ ను ప్రారంభించాం. శిక్షణ పొందుతున్న ఆడబిడ్డలకు కాకతీయ టెక్స్ టైల్ పార్కులో ఉద్యోగాలు వచ్చే బాధ్యత తీసుకుంటాము. శ్రామికులుగా సూరత్ కు వలస పోయిన కార్మికులను తిరిగి పారిశ్రామికులుగా తెలంగాణకు రప్పించేందుకు కేసిఆర్ సీఎంగా ఉన్నప్పుడు మడికొండలో 100 ఎకరాల్లో ఏర్పాటుచేసిన షెడ్లు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో నిరుపయోగంగా మారాయని' కేటీఆర్ ఆరోపించారు.

## సిట్ విచారణకు రాలేను

మొదటిపేజీ తరువాయి..

ద్వారా అధికారులకు తెలియజేశారు. ఎన్నికల సమయంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని బండి సంజయ్ ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఆయనను సిట్ సాక్షిగా విచారించనుంది.
అయితే ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రణీత్‌రావు ఫోన్లో పలు రికార్డింగ్‌లు బయటపడ్డాయి. చాట్ హిస్టరీలో ట్యాపింగ్‌కు పాల్పడ్డ మెసేజ్‌లున్నట్లు గుర్తించారు సిట్ అధికారులు. ట్యాపింగ్‌పై ఇప్పటికే 200 మంది స్టేట్‌మెంట్ తీసుకున్నారు. ట్యాపింగ్ లిస్ట్‌లో %జవీ% రేవంత్, కుటుంబ సభ్యులు.. ఈటల రాజేందర్, పొంగులేటి, బండి సంజయ్, రాజగోపాల్, వివేక్ ఉన్నట్లు తేల్చారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రెండు రకాలుగా అక్రమాలు సాగాయని గుర్తించింది సిట్. నేరుగా కొన్ని నెంబర్లను ట్యాప్ చేసింది ప్రణీత్ రావ్ అండ్ టీమ్. మరికొన్ని నెంబర్లు కాల్ డేటా రికార్డింగ్ లిస్ట్ తీసింది. %జఊ=% లిస్ట్ కోసం కేంద్ర ప్రభుత్వ %ూూ్రా%లు పాటించకుండానే ఇష్టానుసారంగా అనేక మంది కాల్ డేటా రిట్రీవ్ చేశారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే ఎంపీలు రఘునందన్, ఈటల రాజేందర్ స్టేట్‌మెంట్స్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. దుబ్బాక ఉపఎన్నికల సమయంలో తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు రఘునందన్. గతంలోనే ట్యాపింగ్‌పై డీజీపీకి ఫిర్యాదు చేసిన రఘునందన్.. సిట్ అధికారులకు కూడా ట్యాపింగ్‌పై వివరాలిచ్చారు. ఈ క్రమంలో బండి సంజయ్‌కి కూడా సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ నెల 28న హాజరవుతానని గతంలో సిట్ అధికారులకు బండి సంజయ్ తెలిపారు. తాజాగా పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో మరోసారి వాయిదా వేసుకున్నారు.

# నేటినుంచి పార్లమెంట్‌లో ఆపరేషన్ సిందూర్‌పై చర్చ

మొదటిపేజీ తరువాయి..

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తన ఛాంబర్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. పార్లమెంట్‌లో అర్థవంతమైన చర్చలు జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్'పై సోమవారం నుంచి లోక్‌సభలో చర్చకు అనుమతిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దీనితో ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌తో సహా విపక్ష పార్టీలు అన్నీ పూర్తిస్థాయిలో చర్చలకు సన్నద్ధమవుతున్నాయి.విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన ప్రధాని మోదీ సోమవారం పార్లమెంట్‌కు వచ్చే అవకాశం ఉంది. అయితే ఆయన ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడతారా? లేదా? అనే దానిపై ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత లేదు. అయితే రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ 'ఆపరేషన్ సిందూర్' చర్చల్లో పాల్గొననున్నారు.సోమవారం నుంచి లోక్‌సభలో, మంగళవారం నుంచి రాజ్యసభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరగనుంది. ఈ అంశంపై ఉభయసభల్లో చెరో 16 గంటలు కేటాయించారు. పహల్గాం ఉగ్రదాడి వెనుక నిఘా వైఫల్యం, ట్రంప్ మధ్యవర్తిత్వ వ్యాఖ్యలు వంటి అంశాల ఆధారంగా ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టాలని విపక్షాలు యత్నిస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో 100 శాతం లక్ష్యాలు సాధించామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాద వ్యతిరేక పోరులో తమ దృఢమైన వైఖరిని మరోసారి తెలియజేయనుంది.కేంద్ర ప్రభుత్వం తరపున హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి జైశంకర్ సహా ఇతర సభ్యులు ఈ చర్చలో మాట్లాడనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ ప్రభుత్వ బలమైన వైఖరిని చెప్పనున్నారు. విపక్షాల తరఫున లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ తదితరులు తమ వాణి వినిపించనున్నారు. ఆపరేషన్ సిందూర్‌పై వివరించడానికి అమెరికా సహా ఇతర దేశాలకు భారత బృందానికి నేతృత్వంవహించిన ఎంపీ శశిథరూర్‌ను ఈ అంశంపై మాట్లాడేందుకు కాంగ్రెస్ ఎంపిక చేస్తుందా లేదా అనేది ఇంకా స్పష్టంకాలేదు.పహల్గాం ఉగ్రదాడికి నిఘా వైఫల్యమే కారణమని కేంద్ర ప్రభుత్వాన్ని విపక్ష పార్టీలు తప్పుపడుతూ వచ్చాయి. ఉగ్రదాడికి పాల్పడ్డవారిని ఇంకా పట్టుకోకపోవడంపై విమర్శలు గుప్పించాయి.
భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణకు తన మధ్యవర్తిత్వమే కారణమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపైనా ప్రభుత్వాన్ని విపక్షాలు ఇరుకునపెట్టనున్నాయి. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా విదేశాల నుంచి భారత్‌కు మద్దతు లభించకపోవడంపై మోదీ సర్కారును రాహుల్ గాంధీ ప్రశ్నిస్తూ వచ్చారు. ఐతే యుద్ధాన్ని తానే ఆపానంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కేంద్రం ఇప్పటికే వివరణ ఇచ్చింది. కాల్పుల విరమణ నిర్ణయాన్ని భారత్, పాక్ తీసుకున్నాయని ఇతర దేశాల జోక్యం లేదని తెలిపింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా వందశాతం లక్ష్యాలు సాధించామని, భారత స్వదేశీ ఆయుధ వ్యవస్థలు సత్తా చాటాయని వివరించింది. ఈ నేపథ్యంలో పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంట్ ఉభయ సభల్లో వాడీవేడిగా చర్చ జరిగే అవకాశం ఉంది.

## కారడవిలో దారితప్పిన ఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు

మొదటిపేజీ తరువాయి..

జలపాతాల సందర్శనకు అనుమతి నిరాకరించినా అధికారుల కళ్ళుగప్పి అడవిలోకి వెళ్లిన ఈ విద్యార్థులు ముప్పుకొని తెచ్చుకున్నారు. చివరకు సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఘటన ములుగు జిల్లా వెంకటాపురం మండలం మైతాపురం అడవుల్లో జరిగింది.. వరంగల్ లోని బీటెక్ చేస్తున్న ఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు శనివారం ఉదయం వెంకటాపురం వెళ్లారు.. అక్కడ బొగత జలపాతాల సందర్శనకు అనుమతి నిరాకరించడంతో అటవీశాఖ అధికారులు, పోలీసుల కళ్ళుగప్పి మైతాపురం జలపాతాల సందర్శనకు వెళ్లారు.. నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ ఉల్లంఘించి సెల్ఫీల కోసం వెళ్లి అక్కడ కొంతసేపు గడిపారు.. తిరుగు ప్రయాణంలో వారంతా అడవిలో దారి తప్పారు.. సాయంత్రం నాలుగు గంటలకు దారితప్పిన ఆ విద్యార్థులు వర్షంలోనే అడవిలో ఉండిపోయారు. ఎంత వెతికినా గమ్యం తెలియక పోవడం చివరకు 100కు ఫోన్ చేసి వాళ్ళ సమాచారం అందించారు..సమాచారం తెలుసుకున్న వెంటనే వెంకటాపురం పోలీసులు, అటవీశాఖ సిబ్బంది రంగంలోకి దిగారు. కుండపోత వర్షంలోనూ వాళ్ళ లొకేషన్ ఆధారంగా అక్కడికి కాలినడకన చేరుకొని వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.. దాదాపు 6 గంటల పాటు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని అడవిలో గడిపిన ఆ విద్యార్థులు చివరకు సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.. అడవిలో దారితప్పిన వారిలో నలుగురు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలు ఉన్నారు.. వీరంతా వరంగల్‌లోని ఎన్ఐటిలో బీటెక్ చేస్తున్నారు.. వీకెండ్ కావడంతో సరదాగా గడపడం కోసం వచ్చి ఇలా ఊహించని ప్రమాదంలో చిక్కుకున్నారు.. వారిని వెంకటాపురం తీసుకొచ్చిన తర్వాత ఆహారం నీళ్లు ఏర్పాటు చేసిన పోలీసులు అక్కడనుండి ప్రత్యేక వాహనంలో హనుమకొండకు తరలించారు. అయితే ప్రస్తుతం కుండపోత వర్షాల నేపథ్యంలో జలపాతాల సందర్శనకు అనుమతి లేదు.. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి జలపాతాల సందర్శనకు వెళ్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు, అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు జారీచేశారు..

# కొండాపూర్‌లో రేవ్ పార్టీ

శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. వీకెండ్ వచ్చిందంటే చాలు మందు, డ్రగ్స్ పార్టీలు.. అమ్మాయిలు, అబ్బాయిలు అనే తేడా లేకుండా పార్టీల్లో పాల్గొంటున్నారు.



ఈ క్రమంలో కొండాపూర్ ఎస్వీ నిలయం అనే సర్వీస్ అపార్ట్మెంట్లో వీకెండ్ సందర్భంగా ఏపీ నుంచి హైదరాబాద్ కు తీసుకువచ్చి సీక్రెట్‌గా రేవ్ పార్టీలు నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి సైతం రేవ్ పార్టీ నిర్వహిస్తుండగా స్టేట్ ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ బి టీం ఎస్సై సంధ్య బాలరాజు, ఇతర సిబ్బంది అక్కడికి వెళ్లి దాడి చేశారు. విజయవాడకు చెందిన నాయుడు అలియాస్ వాసు అనే వ్యక్తి మారుపేర్లు, ఫేక్ ఆధార్ కార్డులతో కొందర్ని హైదరాబాద్ తీసుకొచ్చి వీకెండ్స్ లో డ్రగ్స్, రేవ్ పార్టీలు నిర్వహించి తిరిగి ఏపీకి పంపిస్తుంటాడు. ఎస్టిఎఫ్ బి టీం పట్టుకున్న నిందితులను శేర్లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ సంధ్య తెలిపారు.
9 మంది అరెస్ట్ కాగా, అరెస్ట్ అయిన వారిలో కింగ్ కెన్ షేర్ రాహుల్ డ్రగ్స్ ను తెప్పించే వ్యక్తి ను ఆర్గనైజర్ ప్రవీణ్ కుమార్ అలియాస్ మన్నే అప్పికోట్ల అశోక్ కుమార్ ఆర్గనైజర్ సమ్మెల సాయి కృష్ణ, అడపా యశ్వంత్, హిట్ జోసఫ్, తోట కుమారస్వామి, శ్రీ దత్, నంద, సమతా తేజ లను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని సిఐ తెలిపారు.

## మానసాదేవి ఆలయంలో తొక్కిసలాట

మొదటిపేజీ తరువాయి..

స్థలంలో సహాయక చర్యలు కూడా కొనసాగుతున్నాయి. ప్రధానంగా శ్రావణ మాసంతో పాటు ఆదివారం కూడా కావడంతో పెద్ద మొత్తంలో భక్తులు రద్దీ పెరిగింది. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది. ఈ ఏడాది పలు తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుని పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఛేదు అనుభవాలు మర్చిపోక ముందే తాజాగా హరిద్వార్ మానస దేవి ఆలయంలో మరోసారి తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పదుల సంఖ్యలో తీవ్ర గాయాలయ్యారు. అయితే ఆదివారం ఒక్కసారిగా భక్తులు గుమిగూడడంతో అక్కడ అదుపుతప్పి తొక్కిసలాట జరిగింది. ఇక సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సహాయక చర్యలు కూడా చేపట్టారు. ఘటనపై ముఖ్యమంత్రి ధామి కూడా విచారణ వ్యక్తం చేశారు.ఈ ఏడాది పలు తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుని పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఛేదు అనుభవాలు మర్చిపోక ముందే తాజాగా హరిద్వార్ మానస దేవి ఆలయంలో మరోసారి తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పదుల సంఖ్యలో తీవ్ర గాయాలయ్యారు. అయితే ఆదివారం ఒక్కసారిగా భక్తులు గుమిగూడడంతో అక్కడ అదుపుతప్పి తొక్కిసలాట జరిగింది. ఇక సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సహాయక చర్యలు కూడా చేపట్టారు.

## అందరూ ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసిస్తున్నారు

మొదటిపేజీ తరువాయి..

ఇక ఇది ఏమాత్రం స్వర్గధామం కాదని ఆపరేషన్ సిందూర్ నిరూపించింది. నేను హెలీప్యాడ్ నుంచి అక్కడకు వచ్చినప్పుడు, 3–4 కి.మీ దూరం అకస్మాత్తుగా రోడ్‌షోగా మారింది. అందరూ ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసిస్తున్నారు'రాజరాజ చోళ, ఆయన కుమారుడు రాజేంద్ర చోళ–1లు భారతదేశ గుర్తింపు, గర్వానికి పర్యాయపదాలు అని మోదీ అన్నారు. తమిళనాడులో వారి కోసం గొప్ప విగ్రహాలను నిర్మిస్తామని ప్రకటించారు. "ప్రజాస్వామ్యం గురించి వ్యాఖ్యానిస్తూ చాలా మంది యూకే మాగ్నాకార్టా గురించి మాట్లాడుతుంటారు. కానీ చోళ యుగం నాటి 'కుడవోలై వ్యవస్థ' వందల సంవత్సరాల కిందటే ప్రజాస్వామ్యం గురించి తెలియజేసింది. చోళుల కాలంలో ఉన్న ఈ వ్యవస్థ దాదాపు 1000 సంవత్సరాల క్రితం నాటిది" మోదీ అన్నారు. చోళ రాజులు శ్రీలంక, మాల్దీవులు, ఆగ్నేయాసియా మొదలైన ప్రాంతాలతో దౌత్య, వాణిజ్య సంబంధాలను గణనీయంగా పెంచుకున్నారు. నేను నిన్న మాల్దీవుల నుంచి తిరిగి ఇక్కడకు రావడం కేవలం యాదృచ్ఛికం. ఈ రోజు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం నా అదృష్టం" అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ చోళ చక్రవర్తి రాజేంద్ర చోళుడి స్మారక నాణేన్ని విడుదల చేశారు. వాస్తవానికి మోదీ ఈ కార్యక్రమంలో సంప్రదాయ ధోతి, చొక్క మెడలో ధరించే అంగ వస్త్రాన్ని ధరించారు. ఆలయ పురోహితులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. యునెస్కో ప్రపంచ వారసత్వ కేంద్రంగా ఈ గంగైకొండ చోళపురం ఆలయం ఉంది. ఇందులో చోళుల కాలం నాటి అద్భుతమైన శిల్పాలు, శాసనాలు ఉన్నాయి. వాస్తవానికి ఆది తిరువతిరై పండగను చోళ రాజులు గొప్పగా నిర్వహించేవారు. నేటికీ తమిళనాడులో దీనిని వైభవంగా జరుపుకుంటున్నారు. తమిళ శైవ మతానికి చెందిన 63 మంది నాయనార్లు ఇక్కడ అమరత్వం పొందారు. రాజేంద్ర చోళుడి జన్మ నక్షత్రం తిరువతిరై (ఆర్ద్ర) జులై 23న ప్రారంభమైంది. ఇది ఈ సంవత్సర పండుగకు మరింత ప్రాముఖ్యాన్ని తీసుకొచ్చింది. మరోవైపు.. అంతరిక్షం నుంచి తిరిగి వచ్చిన వ్యోమగామి శుభాన్షు శుక్లాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. ప్రజలు ఆనందంతో గంతులు వేశారని, శుభాంశు శుక్లా కారణంగా భారతదేశం అంతటా పిల్లల్లో అంతరిక్షం పట్ల కొత్త ఉత్సుకత పెరిగిందన్నారు. నేడు అంతరిక్ష రంగంలోనే 200లకు పైగా స్టార్టప్‌లు వచ్చాయని పేర్కొన్నారు. ప్రధాని మోదీ 124వ మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పలు అంశాలను ప్రస్తావించారు. ఆగస్టు 23వ తేదీన నేషనల్ స్పేస్ డే సందర్భంగా ప్రజలు సలహాలు, సూచనలు పంపాలని ప్రధాని పిలుపునిచ్చారు. 'గత కొన్ని వారాలుగా స్పేస్, సైన్స్ రంగాల్లో విజయాల గురించి మనం మాట్లాడుతున్నాం. వ్యోమగామి శుభాంశు శుక్లా భూమిపైకి తిరిగి వచ్చారు. చంద్రయాన్–3 సక్సెస్ సమయంలోనూ దేశంలో ఎంతో ఉత్సాహం నెలకొంది. ఆగస్టు 23న నేషనల్ స్పేస్ డే. ఈ సందర్భంగా నమో యాప్ ద్వారా మీరు సలహాలు, సూచనలు పంపండి' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య మరయోధుడు ఖుదిరామ్ బోస్ గురించి ప్రస్తావించారు. '1908లో ముజఫర్‌పూర్‌లో ఓ యువకుడిని ఉరితీశారు. ఆ సమయంలో అతడి ముఖంలో భయం లేదు.. ఆత్మవిశ్వాసం ఉంది. అతడి పేరు ఖుదిరామ్ బోస్. వయసు 18 ఏళ్లు. దేశాన్ని కదిలించాడు. అలాంటి అనేక త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీల్చుకొంటున్నాం' అని అన్నారు.'ఆగస్టు నెల ఓ విప్లవ మాసం. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నాడు స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొంటాం.
1905 ఆగస్టు 7వ తేదీన సరికొత్త ఉద్యమం మొదలైంది. స్వదేశీ ఉద్యమం స్థానిక ఉత్పత్తుల్లో బలాన్ని చేకూర్చింది. ముఖ్యంగా వస్త్ర పరిశ్రమలో ఇది కనిపించింది. దానికి చిహ్నంగానే ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాం. వస్త్ర తయారీ రంగం దేశానికి అదనపు బలంగా మారింది. మహారాష్ట్ర నుంచి కవిత ధావ్లా, ఒడిశా నుంచి మయూర్భాంజ్, బిహార్ నుంచి నవీన్ కుమార్ చేనేతలో స్ఫూర్తిదాతలుగా ఉంటున్నారు'. 'భారతదేశం ఒలింపిక్స్ మరియు ఒలింపియాడ్ కోసం ముందుకు సాగుతోంది. మహారాష్ట్రలో 12 కోటలు ప్రపంచ వారసత్వ సంపదగా యూనెస్కో గుర్తించింది. కొన్నేళ్ల క్రితం రాయగడ్‌కు వెళ్లాను. ఆ పర్యటన నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. మీకు తెలిసిన పక్షుల గురించి అడిగితే, మీరు 4–5 జాతుల పక్షుల గురించి చెబుతారు.

## ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లను పోలీసులు అరెస్ట్ చేశారు. అద్దె గర్భాల కోసం అక్రమంగా వీర్యాన్ని, అండాలను సేకరిస్తున్నట్టు దర్యాప్తులో తేల్చారు. ఐవీఎఫ్ ద్వారా పుట్టిన బిడ్డకు డీఎన్ఏ పరీక్షలు చేయించడంతో తమ బిడ్డ కాదని తేలగా రాజస్థాన్‌కు చెందిన భార్యాభర్తలు శనివారం పోలీసులను ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దంపతుల ఫిర్యాదు మేరకు ఐవీఎఫ్ సెంటర్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు.. వైద్యాధికారులతో కలిసి శనివారం అర్ధరాత్రి 2 గంటల వరకు సిబ్బందిని ప్రశ్నించారు. వైద్యాధికారులు పలు కీలక డాక్యుమెంట్స్ తోపాటు వీర్య కణాల శాంపిల్స్ తీసుకెళ్లారు. అద్దె గర్భాల కోసం అక్రమంగా వీర్యాన్ని, అండాలను సేకరిస్తున్నారని.. వీర్యకణాలు, అండాలను గుజరాత్, మధ్యప్రదేశ్ తరలిస్తున్నట్టు గుర్తించారు. అనుమతులు లేకుండానే రెజిమెంటల్ బజార్‌లో ఇండియన్ స్పెర్టెక్ సంస్థను నిర్వహిస్తున్నట్టు విచారణలో తేల్చారు. దీంతో ఆ సంస్థ రీజినల్ మేనేజర్ పంకజ్ సోనీని నిందితుడిగా చేర్చారు.

## ఎరువులను దళారులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు

మొదటిపేజీ తరువాయి..

సందర్శించానని, ఇప్పుడు కూడా జిల్లాల వారీగా పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని పేర్కొన్నారు. గద్వాల జిల్లా కాటన్ సీడ్ ఉత్పత్తిలో కీలకంగా నిలుస్తోందని రాంచందర్ రావు అన్నారు. కానీ ఇక్కడ రైతులకు సాగునీటి సదుపాయం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన మద్దతు అందడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై నిందలు మోపుతోందని మండిపడ్డారు. యూపీఏ పాలనలో రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి క్యూలైన్లలో నిల్చోవాల్సి వచ్చేదని, అప్పట్లో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. క్యూలైన్లలో పోలీసులు లాఠీచార్జ్‌లు చేసేవారని అన్నారు. కానీ మోదీ ప్రభుత్వం వచ్చాక, నీమ్ కోటెడ్ యూరియాను అందుబాటులోకి తెచ్చిందన్నారు. తెలంగాణకు అవసరమైన 9.5 లక్షల మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువగా, 12.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం సరఫరా చేసిందని బీజేపీ అధ్యక్షుడు వెల్లడించారు. ఇది అవసరానికి మించి 2.5 లక్షల మెట్రిక్ టన్నులు అదనం అని అన్నారు. అయినప్పటికీ రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ



కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. 'రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి జేపీ నడ్డాను కలిసినప్పుడు తెలంగాణకు అవసరమైన యూరియాను కేంద్రం పూర్తిగా పంపిణీ చేస్తోందని చెప్పారు. తెలంగాణకు కేంద్రం అవసరమైన మేరకు యూరియా పంపుతున్నప్పటికీ మార్కెట్‌లో యూరియా కొరత ఎందుకు ఏర్పడింది? దీనిపై దర్యాప్తు చేయాలని కూడా రేవంత్ రెడ్డిని కోరాము. రాష్ట్ర ప్రభుత్వం దళారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలేలా ప్రోత్సహిస్తోంది. ఈ ప్రభుత్వం రైతులను తప్పుదారి పట్టిస్తూ కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తోంది. కానీ అసలు కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం' అని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎరువుల కొరత తెలంగాణలోనే ఎందుకు వస్తోందని ప్రశ్నించిన రాంచందర్ రావు.. ఈ అంశంపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'కాంగ్రెస్ పార్టీ ఎరువుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చేసింది. రైతుల జీవితాలతో చెలగాటమాడింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను రైతులు నిలదీయాలి. ఎరువులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించాలి' అని అన్నారు.

## పోచమ్మ తల్లిని దర్శించుకున్న రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు

సికింద్రాబాద్, సాక్ష్యం, జులై 27

ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు బోనాలను



పురస్కరించుకొని పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని పోచమ్మ, నల్ల పోచమ్మ దేవాలయాలలో ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. బోనాల వేడుకల సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.



అదేవిధంగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు బోనాలను పురస్కరించుకొని పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. బోనాల ఉత్సవాలలో భాగంగా నేడు ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ డివిజన్ లోని న్యూ శాంతి నగర్ ఉప్పలమ్మ అమ్మవారి ఆలయం, పద్మావతి కాలనీ పోచమ్మ దేవాలయం, భరత్ నగర్ మాల్ మైసమ్మ దేవాలయం, సెవెన్ హిల్స్ కాలనీ రేణుక ఎల్లమ్మ దేవాలయలో అమ్మవారిని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ కమిటీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికులపై ఛార్జీల భారం

టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికులపై ఛార్జీల భారం మోపుతోంది. ఆర్టీసీ రూట్‌ను బట్టి 3, 4 కి.మీ. దూరం పెరిగిందని చెప్పి, దూరం లెక్కల మాయాజాలంతో ఛార్జీలు పెంచేసింది. హైదరాబాద్ నుంచి వరంగల్‌కు గతేడాది ఎంత దూరమో ఇప్పుడూ అంతే దూరం. సూర్యాపేట నుంచి హైదరాబాద్‌కు దూరమేమీ మారలేదు. కానీ రూట్‌ను బట్టి 3, 4 కి.మీ. దూరం పెరిగిందని ఆర్టీసీ చెబుతూ వస్తుంది. గతంలో హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు 132 కి.మీ.కు ఛార్జీ తీసుకోగా, ఇప్పుడు 135 కి.మీ.కు ఛార్జీలు వసూలు చేస్తోంది. గతంలో హనుమకొండ నుంచి ఏటూరు నాగారానికి 111 కి.మీ.కి ఛార్జీ తీసుకోగా, ఇప్పుడు 115 కి.మీ. అంటూ ఆర్టీసీ చెబుతోంది. ఇలా ఒక్కో రూట్‌లో నాలుగైదు కి.మీ. దూరం పెంచేసి అదనంగా ఛార్జీలను టీజీఎస్ ఆర్టీసీ వసూలు చేస్తోంది. ఇదే కాకుండా టోల్‌గేట్ రుసుములు కూడా రూ.20–రూ.30 వరకు పెంచి ప్రయాణికుల జేబులను ఖాళీ చేస్తుంది. గతంలో చిల్లర సమస్య పేరుతో ఆర్టీసీ టికెట్ ఛార్జీలను ఒకటి, రెండు రూపాయలను పెంచింది. కానీ, ఇప్పుడు ఏకంగా నగరాలు, పట్టణాలకు దూరాల్ని కూడా రౌండప్ పేరుతో పెంచేసింది. ఇక్కడ చిల్లర సమస్య లేదు. పైగా ఆన్‌లైన్ సదుపాయంతో పైసల్లో కూడా చెల్లించే వెసులుబాటును కల్పించారు. రౌండప్ విధానంలో ఆర్టీసీ తీరు నిజాయతీగా లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ప్రయాణ దూరాన్ని 110, 115, 120 కి.మీ. ఇలా ఆర్టీసీ లెక్కిస్తూ వస్తుంది. 111 కి.మీ. దూరం ఉంటే దాన్ని 110 కి.మీ.గా చేయాలి కానీ, 115 కి.మీ.కి పెంచేసింది. 132 కి.మీ. దూరాన్ని 130 కి.మీ.కి రౌండ్ చేయాలి. కానీ 135 కి.మీ.కి ఛార్జీలు వసూలు చేస్తోంది. మొత్తం ఛార్జీ




135 కి.మీ.కి ఛార్జీలు వసూలు చేస్తోంది. మొత్తం ఛార్జీ రూ.222 అయితే రౌండప్‌లో రూ.220 చేయాలి కానీ ఇక్కడ రూ.230కి పెంచేశారు. గతంలో చిల్లర సమస్య పేరుతో ఆర్టీసీ టికెట్ ఛార్జీలను ఒకటి, రెండు రూపాయలను పెంచింది. కానీ, ఇప్పుడు ఏకంగా నగరాలు, పట్టణాలకు దూరాల్ని కూడా రౌండప్ పేరుతో పెంచేసింది. ఇక్కడ చిల్లర సమస్య లేదు.

పైగా ఆన్‌లైన్ సదుపాయంతో పైసల్లో కూడా చెల్లించే వెసులుబాటును కల్పించారు. రౌండప్ విధానంలో ఆర్టీసీ తీరు నిజాయతీగా లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ప్రయాణ దూరాన్ని 110, 115, 120 కి.మీ. ఇలా ఆర్టీసీ లెక్కిస్తూ వస్తుంది. 111 కి.మీ. దూరం ఉంటే దాన్ని 110 కి.మీ.గా చేయాలి కానీ, 115 రూ.222 అయితే రౌండప్‌లో రూ.220 చేయాలి కానీ ఇక్కడ రూ.230కి పెంచేశారు. ఒక టోల్‌గేట్‌కు ఆర్టీసీ రూ.420 చెల్లిస్తే (ఫాస్టాగ్) రోజులో ఎన్ని ట్రిప్పులైనా తిరిగేయొచ్చు. హైదరాబాద్–సూర్యాపేట, మహబూబ్‌నగర్–హైదరాబాద్, కరీంనగర్–హైదరాబాద్ రూట్లలో ఒక్కో బస్సు రోజుకు రానుపోనూ 4 ట్రిప్పులు తిరుగుతుంది. సగటున 40 మంది చొప్పున ఒక బస్సులో రోజుకు 160 మంది ప్రయాణిస్తారు. ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ.46 చొప్పున రూ.7,360 ఆదాయం టోల్‌ఛార్జీల రూపంలో ఆర్టీసీ తీసుకుంటోంది. అయితే ఇక్కడ చెల్లించే టోల్ మొత్తానికి, ప్రయాణికుల నుంచి వసూలు చేసే ఛార్జీ లెక్కకు మధ్య భారీ వ్యత్యాసమే కనిపిస్తోంది.

## సీఎం రమేష్ చేసిన వ్యాఖ్యల్లో నిజం ఉంది



మొదటిపేజీ తరువాయి..

కేంద్ర మంత్రి బండి సంజయ్. ఎమ్మెల్సీ కవిత కోసం బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. సీఎం రమేష్ చేసిన సవాల్‌కు కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ కేటీఆర్ కనుక బీజేపీ ఎంపీ సీఎం రమేష్ స్వీకరిస్తే కనుక వీరి మధ్య బహిరంగ చర్చకు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. 'చర్చకు కేటీఆర్ రెడీ అంటే కనుక డేట్, టైం ఫిక్స్ చేయాలి. సీఎం రమేష్ ను నేను తీసుకొస్తాను. బీఆర్ఎస్ పార్టీ అవినీతి పార్టీ అని, కుటుంబ పార్టీ అని చాలాసార్లు చెప్పాం. ఆ పార్టీని బీజేపీలో విలీనం చేసుకునే ప్రసక్తే లేదని ప్రధాని మోదీ సైతం నిజామాబాద్ సభలో చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై చర్చ జరుగుతుంది. సీఎం రమేష్ ఆర్థిక సాయంతోనే కేటీఆర్ తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారని' బండి సంజయ్ ఆరోపించారు. కంచ గచ్చిబౌలి భూములను కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ ఎంపీకి కట్టబెట్టిందన్న కేటీఆర్ ఆరోపణలతో వివాదం మొదలైంది. సీఎం రమేష్‌కు లబ్ది చేకూర్చాలని రేవంత్ రెడ్డి కమీషన్లు తీసుకుని సర్వనాశనం చేస్తున్నాడని కేటీఆర్ చేసిన ఆరోపణలు క్రమంగా ముదిరి బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ప్రయత్నాలు బయటకొచ్చాయి. ఫ్యూచర్ సిటీలో 1600 కోట్లకు పైగా రోడ్ల కాంట్రాక్ట్ సీఎం రమేష్ కు కట్టబెట్టారని చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. కవిత జైల్లో ఉన్న సమయంలో ఆమెను విడిపించాలని కోరుతూ, బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేస్తామని సైతం కేటీఆర్ ప్రతిపాదన తీసుకొచ్చారని సీఎం రమేష్ సంచలన విషయాలు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టులతో తనకు సంబంధం లేదన్న సీఎం రమేష్ ఢిల్లీలో నా ఇంటికి వచ్చిన విషయం మరిచిపోయావా అంటూ కేటీఆర్ ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. కవిత విచారణ ఆపేస్తే, ఆమె జైలు నుంచి విడుదలయ్యేందుకు సహకరిస్తే బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తామని ప్రతిపాదన చేయలేదా అని సీఎం రమేష్ కేటీఆర్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఒకవేళ నేను చెప్పింది అబద్ధం అంటే కనుక ఢిల్లీలో కేటీఆర్ నా ఇంటికి వచ్చిన సీసీటీవీ వీడియో ఫుటేజ్ రిలీజ్ చేస్తానని చెప్పడంతో రాజకీయాలు మరింత వేడెక్కాయి. అవినీతి పార్టీ బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పామన్నారు బీజేపీ ఎంపీ. కంచ గచ్చిబౌలి భూములు, ఫ్యూచర్ సిటీలో ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా అని కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యలు చేయడం ఆపి ముందు సీఎం రమేష్ చేసిన ఆరోపణలకు కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. సీఎం రమేష్ ఇంటికి వెళ్లిన విషయంపై, బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై స్పందించాలన్నారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం ఇందులో జోక్యం చేసుకున్నారు. రమేష్ కు సంబంధించిన కాంట్రాక్టులపై, ఇటు బీఆర్ఎస్ పార్టీ అవినీతి, బీజేపీలో విలీనంపై చర్చకు డేట్, టైం ఫిక్స్ చేయాలని కేటీఆర్‌కు సూచించారు.

## దుర్గాబాయి దేశ్ ముఖ్ కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ హాల్లో ముగిసిన గాంధర్వం..3 సమావేశం

సికింద్రాబాద్, సాక్ష్యం జుల్ 27

విద్యానగర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ హాలు లో నవ్య నాటక సమితి రెండు రోజుల పాటు నిర్వహించిన "గాంధర్వం – 3" ముగింపు సమావేశం ఆదివారం నాడు వైభవంగా ముగిసింది. ముఖ్య అతిథిగా భారత్ డైనమిక్స్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆత్మకూరి మాధవరావు పాల్గొని, సదస్సు లో పాల్గొన్న గురువులకు, కళాకారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉ







త్కృష్టమైన భారతీయ సంస్కృతిని పరిరక్షించి, భావితరాలకు అందించాలని అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, విశ్వవిద్యాలయాల నుంచి దాదాపు 50 మంది పరిశోధకులు ఈ సదస్సు లో పాల్గొని, పరిశోధన అంశాలపై వ్యాసాలు రాయడం చాలా ఆనందదాయక విషయమని అన్నారు. విశ్వవిద్యాలయాలు చేయవలసిన కార్యక్రమాన్ని నవ్య నాటక సమితి నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గౌరవ అతిథులుగా ప్రముఖ సంగీత విద్వాంసులు వి. ఆనంద మోహన్, శ్రీ త్యాగరాజ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపల్ పాండురంగ ముతాలిక్, విద్యావేత్త డా. నందూరి విద్యారణ్య స్వామి, వ్యాపారవేత్త రజిత్ ఆకుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధర్వం సదస్సు విజయవంతంగా నిర్వహించిన నిష్ఠల సుధామాల, డా. పి. ఇందిరా హేమ, మధుమతి కులకర్ణిలను మాధవ రావు తదితరులు సత్కరించారు. సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, కార్యదర్శి ఆర్. ఎన్. సుధారాణి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రామ పాలన అధికారి , లైసెన్సెడ్ సర్వేయర్ పరీక్షలు

మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 27 జూలై:

పటిష్ఠ బందోబస్తు నడుమ పరీక్షకు సంబంధించిన మెటీరియల్ జేఎన్టీయూ హైదరాబాద్ కు తరలించడం జరిగింది. ఆదివారం గ్రామ పాలన




అధికారులు, లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం మెదక్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షా సెంటర్ ను డి ఆర్ వో భుజంగరావు, మెదక్ ఆర్డీవో రమాదేవి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్, సర్వే ల్యాండ్ ఏ.డి, సంబంధిత పోలీస్ యంత్రాంగం తో కలిసి డిఆర్ఓ భుజంగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ భుజంగరావు మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి , లైసెన్సెడ్ సర్వేయర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని,పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించామని. అభ్యర్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించామన్నారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 73 మంది అభ్యర్థులకు గాను, 63 మంది హాజరయ్యారని, 10 మంది గైర్హాజరు అయినట్లు డిఆర్ఓ భుజంగరావు తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన పరీక్షకు113 మంది అభ్యర్థులకు గాను 105మంది హాజరయ్యారని,08 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు . లైసెన్సెడ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించామని అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు తో పాటు ఎలాంటి కాపీ జరుగకుండా పరీక్ష ను సజావుగా జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల మెటీరియల్ను పటిష్ట బందోబస్తు నడుమ హైదరాబాద్ జెఎన్టుకు తరలించడం జరిగిందని ఆయన వివరించారు

## ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఉత్కంఠ..?

### ఏ క్షణమైనా షెడ్యూల్ విడుదల!
### అభ్యర్థుల రేసులో ప్రధాముఖ్యనాయకులు
### త్వరలో బీజేపీ, ఎన్డీఏ పక్షాల సమావేశం

భారత 15 ఉపరాష్ట్రపతిగా ఎవరు అవుతారని దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.. భారత అత్యున్నత రాజ్యాంగ బద్ధమైన పదవిలో బీజేపీ అభ్యర్థి ఉంటారా..? ఎన్డీఏ అభ్యర్థి ఉంటారా? లేక అనూహ్యంగా మరెవరినైనా ఉపరాష్ట్ర పదవికి అధికార ఎన్డీఏ ప్రభుత్వం ఎంపిక చేస్తుందా..? అన్న చర్చ దేశవ్యాప్తంగా జరుగుతోంది. అభ్యర్థి ఎవరైనా మరో నెల రోజుల్లోనే ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల నిర్వహణ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ముమ్మరం చేసింది. ఈ క్షణమైనా ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్‌ని ప్రకటించే అవకాశం ఉంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే జులై 21న ఇప్పటివరకు ఉపరాష్ట్రపతిగా కొనసాగిన జగదీప్ దన్కడ్ ఆరోగ్య కారణాల వల్ల రాజీనామా చేశారు. ఈ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. దీనిపై పార్లమెంట్‌లో ప్రకటన సహా కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ విడుదల చేయడం.. ఆ నోటిఫికేషన్ కేంద్ర ఎన్నికల సంఘానికి చేరడం వేగంగా జరిగిపోయాయి. ఇక తదుపరి ఉపరాష్ట్రపతి ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సైతం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ఆర్టికల్ 324 ప్రకారం భారత ఉపరాష్ట్రపతి పదవికి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. ఇందుకోసం ఉపరాష్ట్రపతి ఎన్నికలకు రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ %=ా% లను ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది..ఉపరాష్ట్రపతి ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్ ప్రమోద్ చంద్ర మోడీని ఈసీ నియమించింది.. రాజ్యసభ సెక్రటేరియట్ జాయింట్ సెక్రటరీ గరిమా జైన్, రాజ్యసభ సెక్రటేరియట్ డైరెక్టర్ విజయ్ కుమార్‌లను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా నియమించింది. సంప్రదాయం ప్రకారం, లోక్‌సభ సెక్రటరీ జనరల్ లేదా రాజ్యసభ సెక్రటరీ జనరల్‌ను రొటేషన్ ద్వారా రిటర్నింగ్ అధికారిగా నియమిస్తారు. గత ఉపరాష్ట్రపతి ఎన్నికల సమయంలో, లోక్‌సభ సెక్రటరీ జనరల్‌ను రిటర్నింగ్ అధికారిగా నియమించారు. అందువల్ల, ఎన్నికల సంఘం న్యాయ మంత్రిత్వ శాఖతో సంప్రదించి, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ సమ్మతితో, 2025లో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్‌ను రిటర్నింగ్ అధికారిగా నియమించింది. రాజకీయ, సామాజిక కోణాల్లో ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక ఉండే అవకాశం కనిపిస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నియామకం, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తోను నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక ముడిపడి ఉండే అవకాశం కనిపిస్తోంది. అయితే అధికార పక్షం నుంచి ఆర్ఎస్ఎస్, బీజేపీ అగ్రనాయకత్వం, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల చర్చల అనంతరం ఉపరాష్ట్రపతి అభ్యర్థిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. భారత 15 ఉపరాష్ట్రపతి ఎన్నిక రేసులో అనేక మంది ప్రముఖుల పేర్లు వినిపిస్తున్నాయి. ఇందులో కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి, గవర్నర్లు, ఎంపీల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. రాజకీయ కోణంలో ఎంపిక జరిగితే బీహార్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు సంబంధించిన వారే ఉపరాష్ట్రపతి అభ్యర్థుల ముందుండే అవకాశం ఉంది. ఉపరాష్ట్రపతి అభ్యర్థుల రేసులో ప్రధానంగా నీతిష్ కుమార్, హరివంశ్ నారాయణ్ సింగ్, రామ్ నాథ్ థాకూర్ వీకే సక్సేనా, మనోజ్ సిన్హా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, శశి థరూర్, అరిఫ్ మొహమ్మద్ ఖాన్



పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి..ప్రస్తుత బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత, ఎన్‌డీఏ కూటమిలో కీలక నేతగా ఉన్న నితీష్ కుమార్ పేరు ఉపరాష్ట్రపతి అభ్యర్థి రేసులో ప్రధానంగా వినిపిస్తోంది. ఓబీసీ సముదాయం నుండి వచ్చిన వ్యక్తి కావడం ప్రస్తుతం బీహార్‌లో ఎన్నికలు వస్తుండడంతో నితీష్‌ను కేంద్రంలో కీలక బాధ్యతల్లో ఉంచి బీహార్‌లో నితీష్ కుమార్ తనయుడికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి ముఖ్యమంత్రి పదవి బీజేపీ తీసుకుంటుందన్న చర్చ జరుగుతుంది ప్రస్తుత రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా ఉన్న హరివంశ్ నారాయణ్ సింగ్ పేరు ఉపరాష్ట్రపతి అభ్యర్థి రేసులో ప్రధానంగా వినిపిస్తోంది. 2020 నుంచి రాజ్యసభ డిప్యూటీ స్పీకర్‌గా కొనసాగుతున్నారు. మోడీకి అత్యంత సన్నిహితుడు అనే పేరు ఉంది. ప్రస్తుతం రాజ్యసభ కార్యకలాపాలను రాజ్యసభ ఉపసభాపతిగా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు రామ్ నాథ్ థాకూర్ ప్రస్తుత బిహార్ వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నారు. భారతరత్న కర్పూరి థాకూర్ కుమారుడు. నై(బార్బర్) సముదాయం నుండి వచ్చిన వ్యక్తి. బీహార్ ఎన్నికల నేపథ్యంలో ఇతనికి ఉపరాష్ట్రపతి పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లుగా చర్చ జరుగుతుంది ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా పేరు ఉప రాష్ట్రపతి పదవి రేసులో ప్రధానంగా వినిపిస్తోంది. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో రెసిడెంట్ గవర్నర్‌గా కీలకపాత్ర పోషించారన్న పేరు వీకే సక్సేనాకి ఉంది. ప్రస్తుత జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్. బీజేపీ సీనియర్ నేత ఉత్తరప్రదేశ్‌లోని పుర్వాంచల్ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి. కశ్మీరు పాలనలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈయన పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టు 6తో ముగుస్తుంది ప్రస్తుతం కేంద్ర రక్షణ మంత్రిగా ఉన్న రాజ్నాథ్ సింగ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తుంది. ప్రస్తుతం రాజ్ నాథ్ వయసు 74 ఏళ్ళు. 75 ఏళ్ల ఫార్ములా నేపథ్యంలో రాజ్‌నాథ్‌ను రాజ్యాంగ బద్ధ పదవిలోకి పంపుతారనే చర్చ జరుగుతుంది జేపీ నడ్డా ప్రస్తుతం కేంద్ర ఆరోగ్య మంత్రి, బీజేపీ అధ్యక్షుడుగా ఉన్నారు. వచ్చే నెలలో బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడు రానున్న నేపథ్యంలో నడ్డాను రాజ్యాంగబద్ధమైన పదవిలోకి పంపుతారన్న చర్చ జరుగుతుంది. రాజ్యసభ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించగల వ్యక్తి బీజేపీకి చెందిన వారైతే సభలో ఎటువంటి ఇబ్బంది ఉండదని బీజేపీ భావిస్తున్నట్లుగా సమాచారం కాంగ్రెస్ లోక్‌సభ ఎంపీ సీనియర్ నేత శశి థరూర్ పేరునూ ప్రధాని మోదీ పరిశీలించే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఏడాది కాలంగా కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటున్న శశి థరూర్.. త్వరలోనే బీజేపీలో చేరతారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి పదవికి బీజేపీ అవకాశం ఇస్తుందని రాజకీయంగా చర్చ జరుగుతుంది. బీహార్ గవర్నర్, మాజీ కాంగ్రెస్ నేత. హిందూ పురాణాలు, గ్రంథాలపై అవగాహన కలిగిన పండితుడిగా ఆరిఫ్‌కు బీజేపీలో మంచి గుర్తింపు ఉంది. ముస్లిం వర్గానికి చెందిన ఆయనను ఉప రాష్ట్రపతి చేస్తే ముస్లిం ఓటరు పెద సంఖ్యలో ఉన్న బీహార్‌లో లబ్ది జరుగుతుందన్న ఆలోచనలు బీజేపీ ఉన్నట్లుగా తెలుస్తుంది. ఉపరాష్ట్రపతి అధ్యక్ష పదవి రేసులో ప్రాంతాలు, రాజకీయాలు, సామాజిక కోణాల ఆధారంగా నేతల పేర్లు వినిపిస్తున్నాయి. అధికారికంగా ఎవరు రేసులో ఉంటారనేది మాత్రం కేంద్ర ఎన్నికల షెడ్యూల్ ఆధారంగానే తెలియనుంది. ఈసీ షెడ్యూల్ వెలువడిన తర్వాత బీజేపీ, ఎన్డీఏ పక్షాల సమావేశం.. ప్రతిపక్షాల తరపున ఇండియా కూటమి నేతల సమావేశం తరువాతనే అభ్యర్థులపై స్పష్టత వస్తుంది.

## హుస్సేనమ్మకు నివాళులు
# అర్పించిన పలువురు బిజెపి నాయకులు



**కోదాడ, జులై 27: (సాక్ష్యం)** కుటుంబంలో తల్లిని కోల్పోతే ఆ కుటుంబం ఎంతో బాధలో ఉంటదని పలువురు బిజెపి నాయకులు అన్నారు. మండల పరిధిలోని రామలక్ష్మి పురం గ్రామంలో బూత్ అధ్యక్షులు సురేంద్ర బాబు అమ్మ హుస్సేనమ్మ ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో చనిపోయినారు ఆదివారం ఆమె దశదినకర్మలో పలువురు బిజెపి నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరగని రాధాకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు గాదరి పుల్లారావు, మల్లెబోయిన వెంకటేష్ బాబు, స్థానిక బిజెపి నాయకులు ఏసుబాబు, పున్నారావు, శివ రెడ్డి పాల్గొన్నారు.

## 31న ఉచిత మెగావైద్య శిబిరం

**కోదాడ జులై 27 (సాక్ష్యం)** ఈనెల 31న శ్రీరామచంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత మెగావైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ శెట్టి రవికుమార్ ఆదివారం తెలిపారు. వైద్య శిబిరం రోజు ఓపీలు ఫ్రీగా చూడబడతాయని తెలిపారు. ల్యాబ్ టెస్టులపై 20 శాతం డిస్కౌంట్ ఉంటుందని అన్నారు. పద్మజ డయాగ్నస్టిక్ సెంటర్ ల్యాబ్, ఈసీజీ సౌకర్యం కలదని తెలిపారు. ఉచిత మెగావైద్య శిబిరాన్ని కోదాడ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## టైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్
# అభ్యాసకులకు ఒక ముఖ్యమైన మైలురాయి

– టైక్వాండో స్పోర్ట్స్ క్లబ్ మాస్టర్ నందగిరి శివ



**చౌటుప్పల్ జులై 27 (సాక్ష్యం )** టైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ అభ్యాసకులకు ఒక ముఖ్యమైన మైలురాయి. ఇది విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి, వారి శిక్షణలో పురోగతి సాధించడానికి మరియు వారి నైపుణ్య స్థాయిని ప్రతిబింబించే కొత్త బెల్ట్‌ను సంపాదించడానికి అనుమతిస్తుందని హోసాయి తైక్వాండో స్పోర్ట్స్ క్లబ్ మాస్టర్ నందగిరి శివ సాయి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ టైక్వాండో అసోసియేషన్, సాయి టైక్వాండో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క టెస్ట్ లో 60 మంది విద్యార్థులకు పైగా పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచి బెల్టులను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ నందగిరి శివ సాయి మాట్లాడుతూ..టైక్వాండో కేవలం ఒక యుద్ధ కళ కంటే ఎక్కువబీ ఇది ఆత్మవిశ్వాసం, దృష్టి మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఈ యొక్క బెల్టు టెస్టులో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను వారికి బెల్టులను అందజేయడం జరిగిందని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి హేమంత్ కుమార్, మలిగే రిషికేష్ ,వడ్డెబోయిన మచ్చగిరి విష్ణు ,నియోజిత, కార్తికేయ, అక్షర , అధిక సంఖ్యలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కుమ్మర్లు అన్ని రంగాల్లో
# అభివృద్ధి చెందాలి: దరిపల్లి ప్రవీణ్ కుమార్



**చౌటుప్పల్ జులై 27 (సాక్ష్యం)** కుమ్మర్లు ఆర్థికంగా, విద్య, వైద్య, రాజకీయ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం కో కన్వీనర్ గోపాల్ ఇతర సభ్యులతో కలిసి చౌటుప్పల్ మండలం నూతన కమిటీ ఏర్పాటు కోసం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి దేవాలయాల్లో కుమ్మర్లను పూజారిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మర్లను కులం బీసీ-బి నుండి బీసీ-ఏ లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుమ్మర్లకు పింఛన్లు అందించాలని కోరారు. కుండలు తయారు చేసే మట్టిని ఉచితంగా వారికి అందించాలని కోరారు. నూతన కమిటీ ఏర్పాటును శుక్రవారం ఆగస్ట్ ఒకటో తారీకు చౌటుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. అధిక సంఖ్యలో చౌటుప్పల్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ లో సభ్యులుగా కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడూరి ఆంజనేయులు, చినగారి బలరాం, సత్యనారాయణ, గుమ్మడల్లి భాస్కర్, సిలివేరు శ్రీనివాస్, చిన్న కొండూరు మాజీ ఉప సర్పంచ్ తీగుళ్ళ చంద్రయ్య, తీగుళ్ల నరసింహ, సిలివేరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను
# ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల



**నార్కట్ పల్లి జులై 27 (సాక్ష్యం)** చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన వర్కల గాలిబ్ కుమారుడు శివకుమార్ ధనలక్ష్మిల వివాహము ఆదివారం నాడు నార్కట్పల్లి పట్టణంలో శబరి గార్డెన్స్ లో జరిగింది. ఈ వివాహ వేడుకకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు దుబ్బాక నరసింహారెడ్డి,దుబ్బాక అమరేందర్ రెడ్డి (ఎన్నారై) లతో కలిసి విచ్చేసి వధూవరును ఆశీర్వదించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం. ఆయన వెంట దూదిమెట్ల సత్తయ్య బత్తుల ఉషయ్య గౌడ్ దుబ్బాక రజినీకాంత్ రెడ్డి ముషం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# భద్రాద్రి బ్యాంక్ 28వ వార్షిక సర్వసభ్య సమావేశం

– శాఖోపశాఖలుగా విస్తరిస్తున్న భద్రాద్రి బ్యాంక్ – బ్యాంక్ 28వ మహాజన సభలో వక్తలు



**భద్రాద్రి జులై 27: (సాక్ష్యం)** భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 28వ వార్షిక సర్వసభ్య సమావేశం 27 జులై 2025 ఆదివారం సాయత్రం 6.00 గంటలకు ఖమ్మం, డాబాల బజార్ లోని వాసవీ కళ్యాణ మండపం లో కన్నుల పండువలా జరిగింది. ఈ మహాజన సభకు బ్యాంకు వాటాదారులు హాజరుకాగా బ్యాంక్ చైర్మన్ శ్రీ చెరుకూరి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర రావు గారు విచ్చేశారు. విశిష్ట అతిధిగా జాఇంట్ రిజిస్ట్రార్ మరియు జిల్లా సహకారశాఖ అధికారి శ్రీ గట్టు గంగాధర్ గారు పాల్గొన్నారు. బ్యాంక్ వైస్ చైర్మన్లు శ్రీ సన్నె ఉదయ్ ప్రతాప్ గారు మరియూ శ్రీ వేములపల్లి వెంకటేశ్వర రావు గారు రిసెప్షన్ కమిటీ సభ్యులుగా వ్యవహరించారు.ముందుగా ఈ సభకు అధ్యక్షత వహించిన బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి గారు 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ వార్షిక నివేదికను మరియూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన బడ్జట్ ను సభ్యుల ముందు ప్రవేశపెట్టి ఆమోదం పొందారు. గత 28 సంవత్సరాలుగా బ్యాంక్ ఎలా అభివృద్ధిపథంలో నడుస్తుందో సభ్యులకు వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ముగిసిన మార్చ్ 31 నాటికి డిపాజెట్లు రు.598.96 %జతీశీతీవం%గానూ ఋణములు రు.365.99 %జతీశీతీవం% గానూ బ్యాంక్ నికర లాభం రు.880.31 %ఖుఎస్త్రం% గానూ ఉన్నవని తెలిపారు. బ్యాంక్ ప్రారంభం నుండీ ఋణవితరణయే కాకుండా ఇచ్చిన ఋణాలను వసూలు చేసుకోవడంలోనూ ముందున్నదనీ, బ్యాక్ యొక్క నిరర్ధక ఆస్థుల శాతం ఎప్పుడూ నిల్ గానే ఉండి మంచి ప్రగతిని సాధిస్తున్నదనీ తెలిపారు. బ్యాంకు ఈ సంవత్సరంలో 4 క్రొత్త శాఖలు మరియు ఏప్రిల్ లో రెండు శాఖలు ప్రారంభించి ఇప్పటికి 23 శాఖలుగా విస్తరించినదనీ రాబోవు రోజులలో మరిన్ని శాఖలను ప్రారంభిస్తామనీ తెలిపారు. త్వరలోనే మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ గా అనుమతులు పొంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కూడా బ్రాంచ్ లు ప్రారంభిస్తామనీ ఆయన తెలియజేశారు. మొత్తం 23537 మంది సభ్యులతో మున్ముందుకు పోతున్నదని తెలియజెసారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర రావు గారు మాట్లాడుతూ భద్రాద్రి బ్యాంక్ క్రమశిక్షణతో అంచలంచలుగా ఎదుగుతూ రాష్టం లోని అర్బన్ బ్యాంకులలో ఒక అగ్రగామి బ్యాంకుగా ఎదిగిందనీ అన్నారు. బ్యాంక్ చైర్మన్, ఇతర పాలకవర్గ సభ్యులు సక్రమమైన చర్యలను సకాలంలో తీసుకుంటూ వాటిని సిబ్బంది సక్రమంగా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంతోనే భద్రాద్రి బ్యాంక్ యొక్క విజయ పరంపర కొనసాగుతున్నదని ఆయన అబినందించారు.విశిష్ట అతిధిగా పాల్గొన్న జాఇంట్ రిజిస్ట్రార్ మరియు జిల్లా సహకారశాఖ అధికారి జిల్లా సహకార సాఖాధికారి గట్టు గంగాధర్ గారు మాట్లాడుతూ భద్రాద్రి బ్యాంక్ ఖమ్మం జిల్లాకే తలమాణికంగా నిలచిందనీ 1997 అక్టోబర్ 4 న ప్రారంభమైన బ్యాంక్ అంచలంచలుగా ఎదుగుతూ ఇప్పటికి 23 శాఖలుగా విస్తరించడం అభినందనీయమనీ కొనియాడారు. ముందు ముందు కూడా ఈ బ్యాంక్ ఎంతోమందికి ఆర్థికంగా ఉపయోగపడాలనీ ఆకాంక్షించారు. బ్యాంక్ వైస్ చైర్మన్ మరియూ ఆహ్వాన సంఘం సభ్యులు శ్రీ సన్నె ఉదయ్ ప్రతాప్ గారు మాట్లాడుతూ భద్రాద్రి బ్యాంక్ మనందరి బ్యాంకు గా జనం భావించుకుంటున్నారనీ, అనతి కాలంలోనే ఇది అందరి బ్యాంకుగా గుర్తింపు పొందినదనీ, బ్యాంకు ను అభివృద్ధిపథంలో నడపడంలో పాలకవర్గం, బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ మరియూ ఉద్యోగుల సహకారం, కృషి ఎంతో ఉందనీ తెలియజేశారు.బ్యాంక్ మరొక వైస్ చైర్మన్ శ్రీ వేములపల్లి వెంకటేశ్వర రావు గారు మాట్లాడుతూ బ్యాంకు ప్రజల ఆర్థిక అవసరాలకే కాకుండా సమాజిక బాధ్యతగా సమాజంలోని అనేకమంది పీడితులకు అండగా నిలుస్తూ ఇతోధిక సేవలను అందిస్తున్నదనీ, వరదబాధితులకు, మున్నేరు ముంపు బాధితులకు ఇలా అనేకమంది బాధితులకు అందగా నిలుస్తూ ముందుకు సాగుతున్నామనీ తెలియజేశారు.బ్యాంక్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి శ్రీ దాసరి వేణుగోపాల్ గారు బ్యాంక్ యొక్క అభివృద్ధినీ, రాబోయే కాలంలో తీసుకొనబోయే చర్యలనూ సభ్యులకు సవివరంగా తెలిపారు. విచ్చేసిన వాటాదారుల సందేహాలకు వివరంగా సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమం లో బ్యాంక్ డైరెక్టర్లు శ్రీ దేవత రాజారావు, శ్రీ బులుసు సాంబమూర్తి, శ్రీ మద్ది పిచ్చయ్య, శ్రీ రాజ్ పురోహిత్ చెన్ సింగ్, శ్రీ వై.వి.యస్. రావు, శ్రీ రంగా నాగ శ్రీనివాస రావు, శ్రీ దారా జీవన్ రాం, శ్రీమతి కర్లపూడి నర్మద, శ్రీమతి కపిలవాయి జయప్రద, బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ సభ్యులు శ్రీ సి.జి. శాస్త్రి, శ్రీ పైడిమర్రి సత్యనారాయణ, ప్రొఫెసర్ శ్రీ పసుమర్తి మధుసూధన రావు, బ్యాంక్ అన్ని శాఖల మేనేజర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఎల్.వి.ఎస్. ప్రసాద్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో
## జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే




**దేవరకొండ: చందంపేట జూలై 27 (సాక్ష్యం)** దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండల పరిధిలోని పోలేపల్లి %శ% రోడ్డు ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నూతన రేషన్ కార్డులను నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఎస్టి, ఎస్సీ మరియు మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ,నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే లినేనావత్ బాలు నాయక్.మంత్రి మాట్లాడుతూ..లి దేవరకొండ నియోజకవర్గంలో షెడ్యూల్డ్ కులాలు, తెగలు, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల సంక్షేమానికి తననవంతుగా ఎక్కువ నిధులు అందించి సహకరిస్తానని, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు.స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ...లి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే దేవరకొండ నియోజకవర్గంలో ఇప్పటివరకు కొత్తగా 11736 కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని, అంతేకాక రేషన్ కార్డులలో 15837 మందిని సభ్యులుగా చేర్చి వారందరికీ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం అని అన్నారు.ప్రతి ప్రభుత్వ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు అవసరమని ,గత పది సంవత్సరాలలో ప్రభుత్వం రేషన్ కార్డులివ్వనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కృషి

– ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** వివిధ రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ మహానగరాన్ని ఇప్పుడు క్రీడా రంగంలోనూ ప్రతిష్టాత్మక స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని, ముఖ్యంగా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం హనుమకొండ ఆఫీసర్స్ క్లబ్ వేదికగా జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ - 2025 ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గారు, మూడు రోజులపాటు జరిగిన పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన యువత ప్రతిభకు వేదికలు సిద్ధం చేయడం ప్రభుత్వ బాధ్యత. త్వరలో వరంగల్ నగరంలో అంతర్జాతీయ ప్రమాణాలకే సరిపడే క్రికెట్ స్టేడియం ఏర్పాటు కానుంది. క్రీడా పాఠశాల కోసం ప్రభుత్వం సన్నద్ధతతో ముందడుగు వేసింది. నూతన భవన నిర్మాణానికి నిధులు విడుదలయ్యాయి. తరగతుల ప్రారంభానికి కూడా తగిన చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధిపై, ముఖ్యంగా యువత భవిష్యత్ పై అపారమైన దృష్టి పెట్టి, వరంగల్ నగరాన్ని అన్ని విభాగాల్లో ముందుకు తీసుకెళ్లే దిశగా పలు నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రజా ప్రభుత్వంగా విద్య, వ్యవసాయం, వైద్యం, క్రీడలు అన్నీ సమాన ప్రాధాన్యంతో అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యం అని తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ ప్రాంతానికి చెందిన క్రెడాయి ప్రధాన కార్యదర్శి శాఖమూరి అమరేందర్ కుమారుడు ఐఏఎస్ అధికారి శ్రీ సాయి ఆశ్రిత్ గారిని ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా అభినందించారు. వారిని ఎంతో గర్వంతో సత్కరించారు.ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాసం

పురస్కరించుకొని స్వామివారికి 108 దంపతులచే మహా రుద్రాభిషేకం



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం హనుమాన్ నగర్ కాలనీ హనుమాన్ మందిరం శ్రీశ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజారి శివ కోటి స్వామి మాట్లాడుతూ తేది 28.7.2015 ఉదయం 9 గంటలకు సోమవారం నాడు శ్రావణమాసం పురస్కరించుకొని దినదిన అభివృద్ధిలో భాగంగా స్వామివారికి108 పార్థివ లింగాలకు 108 దంపతుల చే సామూహిక ప్రత్యేక మహా రుద్రాభిషేకం బిల్వార్చన పూజ కార్యక్రమాలు జరుపబడును భక్తులందరూ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని స్వామి కృపకు పాత్రులు కాగలరని జైశ్రీరామ్ కార్యక్రమంలో పాల్గొన్నరు.



# వరంగల్ ఎయిర్ పోర్టుకు రాణి రుద్రమ దేవి పేరు పెట్టాలి

– తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




**వరంగల్ జులై 27(సాక్ష్యం న్యూస్ ) :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆదివారం వరంగల్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె నగరంలోని రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్ ఎయిర్ పోర్టుకు రాణి రుద్రమదేవి పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని వరంగల్ ప్రజలందరూ ఈ విషయంలో డిమాండ్ చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాకతీయ తోరణాన్ని నాశనం చేస్తోందంటూ తొలగించి వారసత్వాన్ని మండిపడ్డారు.

**రైతులను మోసం చేసిన కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి**

రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ నాయకులను గ్రామగ్రామాన నిలదీయాలన్నారు.రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అమలు చేయలేకపోయిందని విమర్శించారు. రైతు డిక్లరేషన్ వల్ల వరంగల్ రైతులు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేశారు. ఎన్నికల కోసం రాహుల్ గాంధీ వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ ఇచ్చారు.రైతు డిక్లరేషన్ లో మొట్టమొదటి అంశం రుణ మాఫీ హామీ రైతు మాఫీని సాగదీసి సాగదీసి అమలను ప్రకటించినా ... 50 శాతం మంది రైతులకు ఇంకా రైతు రుణ మాఫీ కాలేదు. కాంగ్రెస్ పార్టీ హామీని నమ్మి అనేక మంది రైతులు కొత్తగా రుణాలు తీసుకున్నారు.కానీ వారి రుణాలను మాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది.కౌలు రైతులకు ఏడాదికి రూ 15 వేలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు.

# సింగపూర్ పెట్టుబడులకు గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్

## పోర్టులు, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు అవకాశం

## రాష్ట్రంలో ప్రోగ్రెసివ్ పాలసీలు అమల్లో ఉన్నాయి

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

## సింగపూర్‌లో శిల్పక్ ఆంబులేతో మర్యాదపూర్వకంగా భేటీ

## ఏపీలో పెట్టుబడులకు సింగపూర్ ప్రత్యేక ఆసక్తి




పోర్టులు, గ్రీన్ ఎనర్జీ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. భారత్‌లో సింగపూర్ పెట్టే పెట్టుబడులకు గేట్ వేగా ఆంధ్రప్రదేశ్ ఉంటుందన్నారు. సింగపూర్ కు చెందిన కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా ప్రోగ్రెసివ్ పాలసీలు అమల్లో ఉన్నాయని తెలిపారు. సింగపూర్ పర్యటనకు వెళ్లిన సీఎం ప్రగతి, వృద్ధి, ఆ దేశంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పాలసీలు, సింగపూర్‌లో భారతీయుల కార్యకలాపాల గురించి భారత హై కమిషనర్ సీఎంకు వివరించారు. ఆరోగ్య రంగం, గ్రీన్ హైడ్రోజన్, ఏవియేషన్, సెమి కండక్టర్స్, పోర్టులు, పారిశ్రామిక రంగాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలపై తెలియజేశారు. భారత్‌తో సింగపూర్ ప్రభుత్వం మంచి సంబంధాలను కలిగి ఉందని శిల్పక్ సింగపూర్ వైదొలిగిందన్నారు. 2019-24 మధ్య జరిగిన పరిణామాలు దీనికి కారణమయ్యాయన్నారు. ప్రస్తుతం తన పర్యటనలో గతంలో జరిగిన అపోహల్ని తొలగించి రికార్డులను సరిచేసేందుకు ప్రయత్నిస్తానని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాగే ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త పాలసీలను, అవకాశాలను భారత హై కమిషనర్‌కు చేయనున్నట్టు సీఎం తెలియజేశారు. విశాఖలో దిగ్గజ ఐటీ కంపెనీ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకించి రాయలసీమలో డిఫెన్సు, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ సంస్థలు ఏర్పాటు చేసేందుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. సింగపూర్ నుంచి భారత్‌కు పెట్టుబడులు రావాలని దీనికి ఏపీ గేట్ వేగా ఉంటుందని ముఖ్యమంత్రి




చంద్రబాబుతో సింగపూర్‌లో భారత హై కమిషనర్ శిల్పక్ ఆంబులే మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సింగపూర్ ప్రభుత్వంలో, పారిశ్రామిక వేత్తల్లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని భారత హై కమిషనర్ సీఎం చంద్రబాబుకు తెలిపారు. వివిధ రంగాల్లో సింగపూర్ సాధించిన అంబులే వివరించారు. భారత్‌లో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని భారత హైకమిషనర్ ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ గతంలో సింగపూర్‌తో కలిసి అమరావతి ప్రాజెక్టును చేపట్టామని.. కొన్ని కారణాల వల్ల రాజధాని ప్రాజెక్టు నుంచి సీఎం వివరించారు. ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే విశాఖలో ఎన్టీపీసీ, కాకినాడలోనూ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు పట్టాలెక్కాయని సీఎం వివరించారు. అలాగే ఇండియా క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతిలో తొలి క్వాంటం వ్యాలీ ఏర్పాటు తెలియజేశారు. ఏపీలో పెట్టుబడులకు అవసరమైన సహకారాన్ని అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. మరోవైపు సింగపూర్‌లో 83 శాతం మేర పబ్లిక్ హౌసింగ్ ప్రాజెక్టులు ఉన్నాయని భారత హై కమిషనర్ వివరించారు. దీనిపై ఏపీలో చేపడుతున్న హౌసింగ్ ప్రాజెక్టుల గురించి మంత్రి నారాయణ వివరించారు. విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, భవిష్యత్ ఆలోచనల్ని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భారత హై కమిషనర్‌కు వివరించారు. ఏపీలో ఇప్పటికే ఏర్పాటు అవుతున్న ప్రముఖ విద్యా సంస్థల గురించి తెలిపిన మంత్రి ఏపీకి త్వరలో తరలివచ్చే ప్రతిష్టాత్మక విద్యా సంస్థల ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టెక్ నిపుణులకు ఆగ్నేయాసియాలో ప్రత్యేకించి సింగపూర్‌లో డిమాండ్ ఉందని భారత హై కమిషనర్ సీఎంకు వివరించారు. అమెరికా తరహాలోనే ఆగ్నేసియాలోని సింగపూర్ లాంటి దేశాల విద్యార్థుల్ని, టెక్ నిపుణుల్ని ఆకర్షిస్తున్నాయని స్పష్టం చేశారు. ఈ అంశంపై సింగపూర్‌లోని భారత రాయబార కార్యాలయం ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని ముఖ్యమంత్రికి తెలియచేశారు.

సింగపూర్ నుంచి ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాల గురించి ఆయన వివరించారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల ఉత్పత్తి, షిప్ బిల్డింగ్, పోర్టు కార్యకలాపాల నిర్వహణ, డేటా సెంటర్ల ఏర్పాటు, ఫార్మా తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎంకు వివరించారు. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఆసియా పసిఫిక్ దిగ్గజ కంపెనీలు ఎస్టీటీ, కెప్పెల్, కాపిటాల్యాండ్, ఈక్వినిక్స్, పీఎస్ఏ తదితర సంస్థల విస్తరణకు అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు.

ఏఐ, స్టార్టప్‌లు, వైద్య పరికరాల రంగంలో పరిశోధన, ఏపీ, సింగపూర్ యూనివర్సిటీల మధ్య భాగస్వామ్యం కుదుర్చుకునే అంశంపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## భౌతికాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించినమహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 27 (సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ జిల్లామరిపెడ మండలం, బీచ్ రాజు పల్లి



గ్రామానికి చెందిన బెస్త పుల్లయ్య స్వర్గస్తులైనారు ఆయన భౌతికాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు , రాయపర్తి మండలం ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావు, వారి వెంటగ్రామ మాజీ సర్పంచ్ నాతి కృష్ణ, కొమరయ్య, ఎల్లయ్య, భిక్షం, రామన్న, సోమయ్య, ఎల్లయ్య, వీరేందర్, నరేష్, తదితరులు ఉన్నారు..

## దశదిన కర్మకు హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుడోర్నకల్ మాజీఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యా నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 27 (సాక్ష్యం న్యూస్) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, ఎల్లారిగూడెం గ్రామానికి చెందిన.. సీనియర్ కాంట్రాక్టర్ (రామడుగు లక్ష్మినరసింహారావు )





ఇటీవల స్వర్గస్థులవగా దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించిన.డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఈ కార్యక్రమంలో రామడుగు గోపాల్ రావు , దామోదర్ రెడ్డి , మరిపెడ మండల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.


## శ్రావణమాసం ఆరంభం

తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. శ్రావణ మాసం వర్ష ఋతువులో వస్తుంది.. కనుక విరివిగా వర్షాలు కురుస్తాయి. ఈ నెల హిందువుల లోగిళ్ళు ఆలయాలను తలపిస్తాయి. విష్ణువు, లక్ష్మీదేవులకు అత్యంత ఇష్టమైన మాసం శ్రావణ మాసం.. ఈ నెలలో మహిళలు వ్రతాలు, నోములు, పూజలను ఆచరిస్తారు. ఈ నెలలలో ఆచరించే పూజల వలన విశేష ఫలితాలు లభిస్తాయని పెద్దల చెబుతారు. పౌర్ణమి రోజున చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు.. కనుక ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. శ్రీ మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రవణ నక్షత్రం.. ఈ నక్షత్రం పేరుతొ ఏర్పడిన శ్రావణమాసం అని.. ఈ మాసంలో చేసే పూజలు అత్యంత ఫలప్రదమని పురాణాల కథనం. లక్ష్మీ ప్రదమైన మాసం.. శ్రావణ మాసం ఈ ఏడాది జూలై 25 వ తేదీ శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యింది. శ్రావణ మాసం వచ్చిందంటే చాలు మహిళలు ఆనందిస్తారు. తొలిరోజే శుక్రవారంతో ప్రారంభం కావడం విశేషం. ఇకపోతే శ్రావణం ప్రధానంగా వ్రతాలు, నోములకు ప్రసిద్ధి. మంగళవారం మంగళగౌరి వ్రతం.. ఈ మాసంలో మంగళవారం రోజున మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు. పార్వతి దేవికి మరొక పేరు గౌరీ దేవిని పూజిస్తారు. ముఖ్యంగా కొత్తగా పెళ్ళయిన వధువులు.. తప్పనిసరిగా ఈ వ్రతాన్ని చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలు నిండు ముత్తయిదువులుగా జీవిస్తారని ప్రతీతి. ఈ మాసంలో శ్రీ వరలక్ష్మి దేవిని పూజిస్తూ.. ప్రతి శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. ముఖ్యంగా పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలు వరలక్ష్మీవ్రతాన్ని ఆచరిస్తారు. ఈ రోజున వరలక్ష్మి దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానమని నమ్మకం. అంతేకాదు ఈరోజున లక్ష్మీదేవిని పూజిస్తే అష్టయిశ్వర్యాలైన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. లక్ష్మీదేవి అనుగ్రహంతో కుటుంబం సుఖ సంతోషాలతో నెలకొంటుందని విశ్వాసం. దీపావళి తర్వాత జరుపుకొనే నాగులచవితి లాగ.. కొన్ని ప్రాంతాల్లో నాగుల పంచమిని జరుపుకుంటారు. ఈ రోజున నాగులకు పూజలను నిర్వహిస్తారు. పుట్ట వద్దకు వెళ్ళి పాలు పోసి, నాగ దేవతను పూజిస్తారు. ఉపవాసం ఉంటారు. శ్రావణశుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి లేదా లలిత ఏకాదశి అంటారు. సంతానం లేనివారు వ్రతాన్ని ఆచరించడం శుభఫలితాను ఇస్తుంది. అంతేకాదు ఈరోజున గొడుగు దానమిస్తే విశేష ఫలితాన్ని పొందవచ్చని పురాణాలు పేర్కొన్నాయి. శ్రావణ రాఖీపూర్ణిమ లేదా జంధ్యాల పౌర్ణమి రోజు తన సోదరిని మేలు కోరుతూ సోదరి.. సోదరుని చేతికి రాఖీ కట్టే పండుగే ఈ రాఖీ పూర్ణిమ. అన్నదమ్ములకు రాఖీ కట్టి, నుదుట బొట్టు పెట్టి అనంతరం మిఠాయిలను తినిపిస్తారు. సోదరుడు సోదరిని ఆశీర్వదించి కానుకలివ్వడం ఆనవాయితీ. దీనినే జంధ్యాల పౌర్ణమి అని కూడా అంటారు. యజ్ఞోపవీతాన్ని విసర్జించి కొత్తది ధరించడం ఆచారం. అందుకనే ఈ పౌర్ణమిని జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. శ్రావణ పున్నమి రోజున శ్రీమహావిష్ణువు వేదాలను రక్షించడం కోసం హయగ్రీవ రూపం ధరించినట్లు పురాణాలు పేర్కొన్నాయి. అందుకనే ఈరోజున కొన్ని ప్రాంతాల వారు హయగ్రీవ జయంతిగా జరుపుకుంటారు. అయన అనుగ్రహం కోసం పూజలు నిర్వహించి.. శనగలు, ఉలవలతో గుగ్గిళ్ళు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. తుంగభద్రానది తీరంలో మంత్రాలయంలో కొలువైన శ్రీ గురు రాఘవేంద్రస్వామి జయంతి వేడుకలను శ్రావణ కృష్ణ విదియరోజున ఘనంగా నిర్వహిస్తారు.

# గన్స్‌తో యుద్ధాలు గెలవలేం..!

## రాజ్‌నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఆధునిక యుద్ధాలను "తుపాకులు, బుల్లెట్లతో గెలవలేం" అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆదివారం వివిధ సంస్థల లాజిస్టిక్స్ నిర్వహణ ఆపరేషన్ సిందూర్ విజయానికి నిర్ణయాత్మక అంశం అని అన్నారు. గుజరాత్‌లోని వడోదరలో గతి శక్తి విశ్వవిద్యాలయ 3వ స్నాతకోత్సవంలో జరిగిన సభలో వర్చువల్‌గా ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆధునిక యుద్ధంలో లాజిస్టిక్స్ నిర్వహణ ఒక దేశం విధిని నిర్ణయిస్తుందని రాజ్‌నాథ్ తన ప్రసంగంలో అన్నారు. కానీ లాజిస్టిక్స్ అంటే కేవలం వస్తువులను పంపిణీ చేయడం మాత్రమే కాదని, దీనిని వ్యూహాత్మకంగా ముఖ్యమైన రంగంగా పరిగణించాలని ఆయన నొక్కి చెప్పారు."ప్రపంచం మారుతున్న వేగం ఆకట్టుకునేలా, దిగ్భ్రాంతికరంగా ఉంది. రక్షణ రంగం కూడా పరివర్తన చెందుతోంది, యుద్ధ పద్ధతుల్లో ప్రధాన మార్పులు కనిపిస్తున్నాయి. నేటి యుగంలో యుద్ధాలు తుపాకులు, బుల్లెట్ల ద్వారా మాత్రమే గెలవవు, కానీ వాటి కాలపరిమితి డెలివరీ ద్వారానే గెలుస్తాయి" అని ఆయన అన్నారు. "ఆపరేషన్ సిందూర్ విజయంలో లాజిస్టిక్స్ నిర్వహణ నిర్ణయాత్మక అంశం. మన సాయుధ దళాలను సమీకరించడం నుండి సరైన సమయంలో సరైన స్థలంలో అవసరమైన సామగ్రిని అందించడం వరకు వివిధ సంస్థలు లాజిస్టిక్‌లను నిర్వహించిన విధానం ఆపరేషన్ విజయానికి నిర్ణయాత్మక అంశంగా నిరూపించబడింది" అని ఆయన అన్నారు. లాజిస్టిక్స్ లేని ఆధునిక యుద్ధం గందరగోళ ప్రాంతంగా మారుతుందని రాజ్‌నాథ్ అన్నారు, బలమైన లాజిస్టిక్స్ ఉంటేనే దేశ సరిహద్దులు బలంగా ఉంటాయని అన్నారు. అది యుద్ధం అయినా, జాతీయ విపత్తు అయినా లేదా మహమ్మారి అయినా, ఒక దేశం తన లాజిస్టిక్ సపోర్ట్ చైన్‌ను "స్థిరంగా, సురక్షితంగా, సామర్థ్యంగా" ఉంచుకోవడం చాలా ముఖ్యం అని రక్షణ మంత్రి అన్నారు. సైన్యానికి లాజిస్టిక్స్ అంటే ఆయుధాలు, ఇంధనం, రేషన్లు, మందులను సకాలంలో డెలివరీ చేయడమేనని, కానీ నేవీకి అంటే ఓడలకు విడిభాగాలు, ఇతర పరికరాలు సకాలంలో అందుబాటులో ఉండేలా



చూసుకోవాలని రాజ్‌నాథ్ అన్నారు. మన వైమానిక దళం గ్రౌండ్ సపోర్ట్, నిరంతర ఇంధన సరఫరా సహాయంతో జెట్‌లు ఎటువంటి ఆటంకాలు లేకుండా తమ విమానాలను కొనసాగించేలా చూసుకోవడం చాలా ముఖ్యం. మన దగ్గర అధునాతన క్షిపణి వ్యవస్థలు ఉన్నప్పటికీ వాటిని ప్రయోగించడానికి అవసరమైన ఎలక్ట్రానిక్స్ సకాలంలో రాకపోతే, ఆ సాంకేతికతకు ఉపయోగం లేదు అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతి శక్తి చొరవ గురించి కూడా ఆయన మాట్లాడారు. దీనిని లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ ఆలోచన పొడిగింపుగా అభివర్ణించారు.

## జూదంతో సర్వ నాశనం!


( ఆధ్యాత్మిక చింతన )

చెడు వ్యసనాలను, దురాచారాలను ఏ సందర్భంలోనూ ఎవరూ ప్రోత్సహించ కూడదు. జూదం, వేట, స్త్రీ, మద్యపానం, దేశదిమ్మరితనం, నిద్ర... ఈ వ్యసనాలు కలిగిన ప్రభువులు శీఘ్రంగా వినాశనం చెందుతారని చాణక్యుడి సూక్తి. నిజానికి ఏ వ్యసనమైనా మనిషికి మేలు చేయదు. మనిషిలోని చెడుగుణాలు ఎప్పుడూ అతడి పతనానికే దారితీస్తాయి. ఋగ్వేదంలో ఎన్నో సూక్తులు ఉన్నాయి. వాటిలో అక్షసూక్తం అని ఒకటుంది. దాంట్లో జూదగాణ్ని ఉద్దేశించి వేదం 'ఓ జూదరీ, నీకు విలువ ఉండదు... నీ జూదం కారణంగా నీ సంతానానికి గౌరవం ఉండదు. నీకు బంగారం కూడా ఇనుప వస్తువులా కనిపిస్తుంది. జూదం కారణంగా మొత్తం కుటుంబాన్ని నాశనం చేసుకున్న నిన్ను బంధువులు, స్నేహితులు... అందరూ సంతలో అమ్మకానికి పెట్టిన బక్కచిక్కిన ముసలి గుర్రంలాగా చూస్తూ నవ్వుకుంటారు తప్ప- ఒక్కరూ సహాయం చేయడానికి ముందుకు రారు. మానుకో ఆ వ్యసనాన్ని, కాపాడుకో కుటుంబాన్ని' అంటుంది. ఎంత మంచిమాట అది! మద్యపాన సేవనం ప్రమాదం, అనారోగ్య హేతువే కాదు సంఘంలో పరువు ప్రతిష్ఠలను సైతం అది దిగజారుస్తుంది. అందుకే 'మనసు స్వభావం చంచలత్వం. కేవలం అభ్యాసం ద్వారానే దాన్ని నియంత్రించగలం అని గీతలో శ్రీకృష్ణుడు ఉపదేశించాడు. నిత్యం బాహ్యవిషయాల వైపు పరుగులిడుతూ చెడు అలవాట్లకు బానిసైన మనసును సన్మార్గంలో పయనించేలా అభ్యాసం చేయాలి. మానసిక ప్రశాంతతను, బుద్ధిని, ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసే దేన్నయినా సరే మనిషి విడిచిపెట్టాలి అన్నారు స్వామి వివేకానంద. ఇలా చేస్తేనే మనిషి మనిషిగా మంచివాడుగా నిలబడతాడు.

# శ్రాణమాసం ఆరంభం

## శుభకార్యాలకు మంచి రోజులు

గురువారంతో ఆషాఢ మాసం వెళ్లిపోయింది. మహిళలు ఎంతో పవిత్రంగా భావించే శ్రావణమాసం శుక్రవారం నుండి ప్రారంభం అయ్యింది. ఈ సంవత్సరంలో మాసం తొలిరోజునే శుక్రవారం కావడంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇక శుక్రవారం నుంచి కొనసాగే శ్రావణంలో ఎన్నో పర్వదినాలు పలకరించనున్నాయి. నాగుల చవితి, మంగళగౌరీ వ్రతం, వరలక్ష్మి వ్రతం, రాఖీ పౌర్ణమి రానున్నాయి. పౌర్ణమి నుంచి రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు జరుగనున్నాయి. కృష్ణాష్టమి పర్వదినాలు రానున్నాయి. ఈ మాసమంతా వైష్ణవాలయాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందనడంలో సందేహం లేదు. పూలమార్కెట్లకు శ్రావణ శోభ వచ్చింది. ఆనందపురం మండలంలోని వేములవలస రోజువారీ పూలమార్కెట్‌కు శ్రావణ శోభ సంతరించుకుంది. శుక్రవారం నుంచి శ్రావణమాసం ప్రారంభం కావడంతో మార్కెట్‌కు కొనుగోలుదారుల తాకిడి అధికమైంది. వరలక్ష్మి వ్రతానికి సంబంధించిన పూజా సామాగ్రిని కొనుగోలు చేయడానికి నగరం నుంచి మహిళలు అధికసంఖ్యలో వస్తున్నారు. దీంతో మార్కెట్‌లో అమ్మకాలు జోరుగా ఊపందుకున్నాయి. ఆషాఢమాస ప్రభావంతో ఇప్పటివరకు బోసిపోయిన మార్కెట్ శ్రావణమాస రాకతో వ్యాపారస్తుల్లో నూతనోత్సాహం సంతరించుకుంది. ఇక్కడి ఆలయాల్లో కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేస్తున్నారు.



# దంచి కొడుతున్న వానలు

## మరో 5 రోజులు కుండ పోత

తెలంగాణ వ్యాప్తంగా వానలు దంచి కొడుతున్నాయి. దీంతో వాతావరణం అంతా చల్లగా మారిపోయింది. ముఖ్యంగా హైదరాబాద్ విషయానికి వస్తే ముసురేసినట్లైంది. ఈ క్రమంలో భారీ వర్షాలతో రోడ్లన్నీ జలమయంఅయ్యాయి. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. జనజీవనంఅస్తవ్యస్తంగా మారిపోయింది. ఈ క్రమంలో రానున్నఐదు రోజుల ప్పాట భారీ నుంచి అతిభారీ వానలు కురుస్తాయని వాతావరణ కేంద్రం అలర్ట్ ను జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నాలుగు రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా విస్తార వర్షాలు కురుస్తున్నాయి. అయితే జూన్ జూలైలో పెద్దగా వర్షపాతం మొదట్లోనే నమోదు కాకపోవటంతో ఈ లోటు వర్షపాతం వల్ల ఇలా అధిక వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. మరో మూడు నాలుగు రోజులు కూడా ఇలా ముసురు ప్రభావమే తెలంగాణపై ఉంటుందని చెబుతున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడటం వల్ల భారీ వర్షాలు కురవకపోయినా ఇలా ముసురు వర్షం కురుస్తుంది. మధ్యప్రదేశ్ నుంచి రాజస్థాన్ వైపుగా అల్పపీడనం ప్రయాణిస్తుంది. భారీ కుండపోత వర్షాలు ఉండకపోవచ్చు కానీ ముసురు మాత్రం కురుస్తుందని అంచనా వేస్తున్నారు.ఇప్పటికే తెలంగాణలోని అన్ని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. అయితే ఇది రైతులకు తీవ్ర నిరాశను మిగులుస్తున్నాయి. జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల ,కొమరం భీమ్, నిర్మల్ ,ఆదిలాబాద్ ,నిజామాబాద్ ,కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల ,వికారాబాద్, రంగారెడ్డి ఈ జిల్లాలో వర్షపాతం వల్ల ప్రభావం ఎక్కువగా ఉంటుంది ఎక్కువ వర్షపాతం కూడా నమోదు అవుతుంది. గడిచిన నాలుగైదు రోజులుగా 90% మీద అన్ని ప్రాంతాల్లో వర్షం పడింది. నీట మునిగిన భద్రాచలం స్నాన ఘట్టాలు ఈనేపథ్యంలో అధికారులు కూడా హై అలెర్ట్ అయ్యారు. ఇవ్వాళ కూడా తెలంగాణలో భారీ వర్ష సూచన కూడా ఉంది. గోదావరి నది ఉధృతి కూడా పెరుగుతుంది. మహారాష్ట్ర భారీ వర్షాల నేపథ్యంలో ప్రాణహిత ప్రవాహం పెరిగింది. మరోవైపు పెన్‌గంగది కూడా ఇదే పరిస్థితి. ప్రాణహిత కాళేశ్వరం వద్ద కలిసి గోదావరి నదిలోకి ప్రవాహం పెరుగుతోంది. ఇంద్రావతి, ప్రాణహిత నదుల వల్ల గోదావరిలో ఉధృతి పెరిగింది.ఇక తెలంగాణ వ్యాప్తంగా జోరుగా నిన్నంతా వర్షాలు కురవడంతో అత్యధికంగా కామరెడ్డి గాంధారిలో 7 సెంటీమీటర్లు, మేనూరులో 6 సెంటిమీటర్ల వర్షపాతం నమోదయింది. ఇక నిర్మల్ మానాలో 5 సెంటీమీటర్లు, నిజామాబాద్ లో 5 సెంటీమీటర్లు, భూపాలపల్లి చెల్పూర్లో 4 సెంటీమీటర్లు కరీంనగర్ గంగిపల్లి లో 4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. దీంతో ప్రాజెక్టులకు జలకల సంతరించుకుంది. చెరువులు నుండి పోయాయి.

# నగర సమగ్ర అభివృద్ధిని పట్టించుకోని పాలకులు

## – యంసిపిఐ (యు) వరంగల్ నగర కార్యదర్శిసాగర్





**వరంగల్ జులై27 (సాక్ష్యం న్యూస్ ) :** చారిత్రక నగరమైన ఓరుగల్లు పాలకుల నిర్లక్ష్యనికి గురై అభివృద్ధి నోచుకోలేదని యంసిపిఐ (యు) వరంగల్ నగర కార్యదర్శిసాగర్ విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మద్ధతు కూడగట్టుకోని వరంగల్ నగర సమగ్ర అభివృద్ధి కై పోరాటం చేస్తామన్నారు. వరంగల్ నగరంలో నోటిఫైడ్ మురికివాడలు నాన్ నోటిఫైడ్ మురికివాడల సంఖ్య నగరంలో పెరుగుతుంది. దళిత ,మైనార్టీ కాలనీలు సామాజిక వివక్షత కు లోనవ్వుతూ అభివృద్ధి కి నోచుకోవడం లేదన్నారు. నగరంలో గుడిసెవాసుల స్థితి చాల దయనంగా మారింది. కరెంట్, మంచినీరు, అంతర్గత రోడ్స్ డ్రైన్స్ లేక గుడిసెవాసులు అవస్థలు పడుతున్నారు పట్టాలు రాక ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ పథకనికి అనర్హులుగా మారారన్నారు. నగరంలో సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం మూలంగా అనేక కాలనీలు ముంపు కు గురవు తున్నాయి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని అండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా ప్రభుత్వలకు లేదు. నగరంలో నిరుద్యోగుల సంఖ్య రోజూరోజు పెరుగుతుంది యువతకు ఉపాధి లేక పేడమార్గం పడుతున్నారు మత్తుకు బానిసవుతున్నారు. ఉపాధి పెంచే మార్గాన్ని ప్రభుత్వం వదిలేసింది కార్మికవర్గం నిజావేతనాలు రోజు రోజుకు పడిపోతున్నాయి కేంద్ర ప్రభుత్వం తీస్తుకొస్తున్న 4 లేబర్ కొడ్స్ మూలంగా ఆధునిక బానిసలుగా కార్మిక వర్గం మారాబోతుంది ఇప్పటికే 8గంటలు పనిని తొలగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభ్యుత్వాలు జీలో 282 జరిచేసింది దీనితో కార్మిక వర్గం తమ హక్కులను కోల్పోబోతున్నారు. నగర టూరిజం ,కాకతీయుల కాలం నాటి కట్టడాలు శిథిలావస్థలో ఉ న్నాయి. నగరంలో అగర్తల్ చెరువు అన్యాక్రాంతం అవుతుంది. స్మాట్ సిటీ.పేరుకే ఎక్కడ వేసిన గొంగళి అక్కడా! అన్నా సందంగా ఉంది వరంగల్ నగరంలో ప్రభుత్వం భూములు ప్రవేటు వ్యక్తుల చేతుల్లోకు చేరుతున్నాయి పేదలకు ఇంటి జాగా దక్కడం లేదు.ప్రభుత్వం పథకాలు ప్రచారానికే ఉపయోగపడుతున్నాయి తప్ప పేదలకు కాదన్నారు. మహిళలు సామజికంగా ఆర్థికంగా మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు మైక్రో ఫైనాన్స్ బారినపడుతున్నారు నగరంలో వడ్డీ వ్యాపారుల ఆగడాలు పెరిగిపోతున్నాయి. దీనితో ప్రజలు ఆదాయలు తగ్గి అప్పు ల బారినపడుతున్నారు.అని అయన ఆవేదన వ్యక్తం చేశారు రాబోవు రోజులో ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసమస్యల పరిష్కరానికి జరిగే పోరాటలకు ప్రజలు సహకరించాలని సాగర్ పిలుపు నిచ్చారు. తనపై నమ్మకం తో నగర కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర ,జిల్లా నాయకత్వానికి ధన్యవాదములు తెలిపారు.

**యంసిపిఐ (యు) వరంగల్ నగర కమిటి ఎన్నిక**

యంసిపిఐ(యు) వరంగల్ నగర ప్లీనరీ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి, జిల్లా కార్యదర్శి పెద్దరాపు రమేష్ ఆధ్వర్యంలో పార్టీ వరంగల్ నగర కమిటీ నూతన కమిటీని ఎన్నిక 25మందితో ఏర్పడింది. నూతన కార్యదర్శి గా మాలోతు సాగర్ సహాయ కార్యదర్శి గా సుంచు జగదీశ్వర్ లను ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు. నగర కార్యదర్శి వర్గం ఏడుగురి తో నర్రా ప్రతాప్, ముక్కెర రామస్వామి ఏ.మల్లికార్జున్ ఐత నగేష్ మాలోతు ప్రత్యుష ఎన్నికయ్యారు.నగరకమిటి సభ్యులుగా మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య,నలివెలరవి,పరిమళ గోవర్ధన్ ,తాటికాయల రత్నం, గణేపాక ఓదెలు, సింగారపు దాసు,ఎండీ అక్బరుద్దీన్.నల్లెల రాజేందర్, రాయినేని ఐలయ్య, బాపు రామస్వామి, కందగట్ల రఘుపతి, కె స్వప్న, పోలేపాక రవీందర్ దాశారపు అనిల్,వెలుగు మాధవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

---

### విద్యారంగ సమస్యలను

# పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలం

## – పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్



**ఖమ్మం జులై27 (సాక్ష్యం న్యూస్ ) :** విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రం లో పిడిఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం నిధులు కేటాయించకుండా గత ప్రభుత్వాల మాదిరిగానే వ్యవహరిస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ ల పేరుతో మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి కమిషన్ల కోసం మాత్రమే వాటిని ముందుకు తీసుకొస్తా ఉన్నారు తప్ప రాష్ట్రంలో గురుకుల విద్య, పాఠశాల విద్యలో మౌలిక వసతులు మెరుగుపరిచి సొంత బిల్డింగ్ ఏర్పాటు చేసే ఆలోచన చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ , టీచర్ పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేయడం అంటే ప్రభుత్వ విద్యను ప్రభుత్వాలే సంక్షోభంలోకి నడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకపోవడం మూలాన విద్య ప్రజలకు భారం అవుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని ఇచ్చిన హామీ తుంగల తొక్కారు. అలాగే 8 వేల కోట్ల రూపాయల పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని వాపోయారు. జిల్లా లో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ప్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుడ్డి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ కాలేజీ లో చదివివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వ విద్యాసంస్థల లో చదివే విద్యార్థులకు ఉచిత బస్సు పాస్సులు ఇవ్వాలన్నారు. నెల నెలా ప్రజాప్రతినిధులకి జీతాలు చెల్లించే ప్రభుత్వం విద్యార్థులకు ఎందుకు మొండి చేయి చూపిస్తుందని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వ హయాంలో రాష్టంలో విద్యారంగా పరిస్థితి ధరణంగా ఉందిఅని చెప్పినా ఏమాత్రం పట్టింపు లేని రేవంత్ రెడ్డి పాలన ప్రజాపాలన ఏవిధంగా అవుతుందని వారు అన్నారు. ఇంటర్,డిగ్రీ,ఇంజనీరిం%జూ%గ్ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ రాకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజులు చెల్లిస్తేనే ఇస్తామని ఒత్తిడి చేస్తున్నా ప్రభుత్వం నుండి ఏమాత్రం స్పందన లేకపోవడం బాధాకరమని రియంబర్స్మెంట్ పథకాన్ని నిర్లక్ష్యం చేసి భవిష్యత్తులో ఎత్తివేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు కొనసాగిస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో పిడి ఎస్ యూ ఖమ్మం జిల్లాఅధ్యక్షులు లక్ష్మణ్ ఉపాధ్యక్షులు సాధిక్, వినయ్ సహాయ కార్యదర్శులు యశ్వంత్, శశి కిరణ్ జిల్లా నాయకులు. నాసిర్, పృథ్వి, కార్తీక్, సందీప్, సురేష్,ప్రసాద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

---

# మృతుల కుటుంబాలకు పరామర్శ

## – మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**సాక్ష్యం న్యూస్ జులై 27 తొర్రూరు ప్రతినిధి** తొర్రూర్ మండలం పోలేపల్లి గ్రామం మాజీ సర్పంచ్ పందుల యాకయ్య తండ్రి ఆదివారము పరమపదించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కంటయపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటక శ్రీను ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలు వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటారని హామీ ఇచ్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారితో పాటు తొర్రూర్ మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, బిందు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, పట్టణ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, పోలపల్లి నాయకులు ఎస్.కె అంకుష్,పయ్యావుల రామ్మూర్తి,సోమలింగం , పేర్ల జంపా,పల్లె సర్వయ్య, మొగిలి మల్లేష్, ఆవుల ఉపేందర్, లకిడి శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ తొర్రూర్ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



---

# ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర

## – కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ




**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఆగస్టు 2 న బొల్లగాని పుల్లయ్య వర్ధంతి రోజు ప్రారంభమై సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు 18 వరకు అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ తెలిపారు. తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం హైదరాబాదులో అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఈ యాత్రల సందర్భంగా ప్రమాద నివారణకు తీసుకోవలసిన చర్యలు, కాటమయ్య రక్షణ కవచం ప్రాధాన్యత, ఆరోగ్య సంరక్షణ , స్ఫూర్తిదాతల జీవిత విశేషాలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. కల్లుగీత కార్మికులను సంఘటితం చేసేందుకు 1957 లో 67 సంవత్సరాల క్రితమే సంఘం ఏర్పాటు చేసుకున్నామన్నారు. కామ్రేడ్ ధర్మ బిక్షం, తొట్ల మల్సూర్ , బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ, టిఎఫ్ టీల ఏర్పాటు , చెట్టుపై గీత కార్మికునికె హక్కు ఎక్సిగ్రేషియా, పెన్షన్ తదితర సాధించుకోవడం జరిగిందన్నారు. కల్లుగీత వృత్తి పై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తుంటే కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమ లాభాల కోసం లిక్కర్, థమ్స్ అప్ కోకో కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఖజానా నింపుకోవడానికి వీరికే ప్రోత్సాహం కల్పిస్తున్నారని ఫలితంగా గీత కార్మికులు ఉ పాధి కోల్పోయి రోజు కూలీలుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి సంపద ఒక కోటి తాటి ఈత చెట్లు ఉన్నాయి. కల్లు తో పాటు నీరా మరియు తాటి ఈత ఉత్పత్తులు తయారుచేసి ఉపాధి కల్పించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వీరి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ యాత్రలో గీత కార్మికులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు, ఎక్స్ గ్రేషియా 10 లక్షల కు పెంపు, సొసైటీ కి 5 ఎకరాల భూమి, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ అభివృద్ధి, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని ఇచ్చిన తదితర హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణకు వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్లు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు 12 కోట్ల 94 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలోని నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ప్రారంభించాలని, హైదరాబాదులోని నీరా కేఫ్ ను టెండర్ వేసి వచ్చిన ఆదాయంతో గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని అన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో కల్లు ఒక భాగం అన్నారు. పండుగలు జాతర లలో అమ్మవారలకు కల్లు సాక పోసిన తర్వాతనే కార్యక్రమం ప్రారంభిస్తారని అన్నారు. పసి బాలింతలకు తాపీయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. నాడు కంఠమహేశ్వరుడు తాటి వనాన్ని రాక్షసుల నుండి రక్షించాడని నేడు నరరూప రాక్షసుల నుండి వనాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ , కల్లుగీతకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. వెంకట నరసయ్య గౌడ్ , జనగాని రాజు గౌడ్, పొన్నం రాజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

---

# విలువలతో కూడిన జర్నలిజం మాత్రమే చేయాలి

## – తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి






**వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన జర్నలిజాన్ని మాత్రమే చేయాలని తద్వార సమాజంలో ప్రజల ఆదరణ పొందుతామని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. వరంగల్ పట్టణంలోని ఉర్సు కరీమాబాద్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి “నైతిక నియమాలు – మీడియా చట్టాలు” అనే అంశంపై మాట్లాడుతూ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణ తరగతుల వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు.వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమీ అన్ని చర్యలను చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. పాత్రికేయులు నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచూరించినప్పుడే ప్రజల్లో పాత్రికేయులపై గౌరవం పెరుగుతుందన్నారు. జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలని అన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం, వర్కింగ్ జర్నలిస్ట్.. నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ తదితర అంశాలపై ఆయన విపులంగా తెలియజేశారు. భవిష్యత్తులో పత్రిక నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించబోతుందని, తదనుగుణంగా రాబోవు కాలంలో జర్నలిస్టులకు టెక్నాలజీ, ఫ్యాక్ట్ చెక్ వంటి టెక్నికల్ అంశాలతో కూడిన తరగతులను మీడియా అకాడమీ తరఫున నిర్వహిస్తామని అన్నారు. ప్రముఖ సంపాదకులు కె శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు– మీడియా , ధోరణులు ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ మల్లేశం భాష, తప్పొప్పులు, దిద్దుబాట్లపై జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు.ఆయా రిపోర్టర్లు వార్తలను డెస్క్ కు పంపించే సమయంలో వాడుక భాషలో మాత్రమే వార్తలను పంపాలని, అవసరంలేని సాహిత్య పదజాలం, అర్థం కాని తెలుగు పదాలను వార్తలలో ఉ పయోగించకూడదని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం లో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావు,టియుడబ్ల్యూజే (ఐ జె యు) అధ్యక్షులు శ్రీ రామ్ రామ్ చందర్ ప్రధాన కార్యదర్శి మట్టదుర్గా ప్రసాద్ తాళ్ళ పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్ డా.వరుణ్,డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

---

### భారీ వర్షాల వలన ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు

# చెరువుల దగ్గరకు వెళ్ళరాదని అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశం



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 27 జూలై** ఆదివారం హవేలీగాన్ పూర్ మండలం దూప్ సింగ్ తండా భారీ నీటి ప్రవాహం కారణంగా వాగు పొంగి పొర్లుతుంది..రెవిన్యూ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు వరద ఉధృతి ఉన్న దగ్గర హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని, భారీ వర్షాలు వరదల వలన ప్రజలు చెరువులు దగ్గరకు వెళ్ళరాదని వరద పరిస్థితిని నిశితంగా పరిశీలించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే నివేదించాలని ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా చూడాలన్నారు.ప్రస్తుతం దూప్ సింగ్ తండాకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు.





# టెస్ట్ క్రికెట్ నుంచి జస్ప్రీత్ బుమ్రా రిటైర్డ్ అవుతారు

### మహ్మద్ కైఫ్ వీడియో సంచలనం!

ఇండియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా బౌలింగ్ అంతగా ప్రభావం చూపలేదు. దీంతో మూడో రోజు ఇంగ్లాండ్ బ్యాటర్లు భారీగా పరుగులు సాధించారు. టీమిండియాకు చెందిన ఇద్దరు కీలక బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ వికెట్ల కోసం చాలా కష్టపడ్డారు. ఈ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ అత్యంత ఆశ్చర్యం కలిగించింది. మూడో రోజు జస్ప్రీత్ బుమ్రా తన పాత ఫామ్‌లో అస్సలు కనిపించలేదు. బుమ్రా వేగం కూడా 125 నుంచి 130 కేఎంపీహెచ్ మధ్యనే ఉంది. ఇది సాధారణంగా ఎప్పుడూ కనిపించదు. టీమిండియా బుమ్రా నుంచి ఎక్కువ వికెట్లు ఆశిస్తున్నప్పటికీ.. ఈ స్టార్ బౌలర్ ఈ మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో ఇప్పటివరకు కేవలం ఒక వికెట్ మాత్రమే తీయగలిగాడు. ఇప్పుడు జస్ప్రీత్ బుమ్రా గురించి మాజీ క్రికెట్ మహ్మద్ కైఫ్ వీడియో ఒకటి వెలుగులోకి వచ్చింది. ఆ వీడియోలో కైఫ్ బుమ్రా రిటైర్మెంట్ గురించి మాట్లాడారు. మూడో రోజు జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను చూసి మహ్మద్ కైఫ్ కూడా ఆశ్చర్యపోయాడు. దీని తర్వాత మహ్మద్ కైఫ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను షేర్ చేశాడు. ఈ వీడియోలో కైఫ్ ఇలా అన్నాడు. "జస్ప్రీత్ బుమ్రా భవిష్యత్తులో టెస్టు క్రికెట్ ఆడే అవకాశం లేదని నేను భావిస్తున్నాను. అతను తన శరీరంతో చాలా ఇబ్బందులు పడుతున్నాడు. టెస్టు క్రికెట్ నుండి రిటైర్ అయ్యే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లో అతని వేగం స్పష్టంగా కనిపించలేదు. అతను చాలా నిజాయితీ గల వ్యక్తి. తాను 100 శాతం ఇవ్వలేకపోతున్నానని, వికెట్లు తీయలేకపోతున్నానని అతనికి అనిపిస్తే, అతను స్వయంగా నిరాకరించవచ్చని నేను అనుకుంటున్నాను. వికెట్లు వచ్చినా రాకపోయినా, అతని వేగం 125-130 %ఎఐజూప్త్ర% మాత్రమే ఉంది. అతను తీసిన ఒకే ఒక్క వికెట్ కూడా కీపర్ ముందు డైవ్ చేసి పట్టిన క్యాచ్ ద్వారా లభించింది. ఫిట్‌గా ఉన్న బుమ్రా వేగం ఇంత తక్కువగా ఉండదు. అతని బంతి చాలా వేగంగా వెళుతుంది." అని మహ్మద్ కైఫ్ పేర్కొన్నారు. ఇంగ్లాండ్ సిరీస్‌కు ముందు జస్ప్రీత్ బుమ్రా గురించి చాలా చర్చ జరిగింది. ఈ ఆటగాడు బాగా రాణిస్తే టీమిండియా సిరీస్‌ను గెలుస్తుందని, అయితే జస్ప్రీత్ బుమ్రా ప్రభావవంతంగా లేకపోతే గెలవడం కష్టమని భావించారు. బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేసినప్పుడు, ఇతర బౌలర్ల మద్దతు లభించకపోవడం తరచుగా కనిపిస్తుంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కూడా ఇలాంటిదే జరిగింది. మాంచెస్టర్ టెస్టులో బుమ్రా బౌలింగ్‌లో అంతగా పదును కనిపించలేదు. నాలుగో టెస్టులో ఇప్పటివరకు బుమ్రా 28 ఓవర్లు వేసి 95 పరుగులు ఖర్చు చేసి కేవలం ఒక వికెట్ మాత్రమే తీయగలిగాడు.

## తొలి సిరీస్ లోనే శుభ్ మన్ గిల్ రికార్డులు బద్దలు

ఇంగ్లాండ్ పర్యటనలో శుభ్‌మన్ గిల్ చాలా బాగా రాణిస్తున్నాడు. టెస్ట్ సిరీస్‌లో పరుగుల వర్షం కురిపించాడు. బర్మింగ్ హమ్ లో రెండు ఇన్నింగ్స్ లో సెంచరీలతో చెలరేగిపోయిన ప్రిన్స్ ..తాజాగా మరో రికార్డును క్రియేట్ చేశాడు. మాంచెస్టర్ టెస్టు రెండో ఇన్నింగ్స్ లో జట్టును గట్టెక్కించే ఇన్నింగ్స్ ఆడుతున్న గిల్..700 పరుగులతో హిస్టరీ క్రియేట్ చేశాడు. ఒక టెస్టు సిరీస్ లో అత్యధిక పరుగులు తీసిన మొదటి భారత కెప్టెన్ గా గిల్ చరిత్ర సృష్టించాడు. ఆటగాడిగా చూస్తే ఈ ఘనత సాధించిన నాలుగో ఇండియన్ గా రికార్డు తన పేరు మీద రాసుకున్నాడు. మాంచెస్టర్ టెస్టులో పీకల్లోతు కష్టాల్లో ఉన్న జట్టును ఆదుకునే పనిలో బిజీగా ఉన్న గిల్ అర సెంచరీతో రాణించాడు. ఈ సిరీస్ లో 700పరుగులకు చేరువయ్యాడు. లెజెండ్ సునీల్ గవాస్కర్ రికార్డు బద్దలు కొట్టాడు. ఇక కెప్టెన్ గా 700లకు పైగా పరుగులు చేసిన దిగ్గజాల సరసన నిలిచాడు. అతడి కంటే ముందు డాన్ బ్రాడ్ మన్ గ్యారీఫీల్డ్ సోబర్స్, గ్రెగ్ ఛాపెల్, డేవిడ్ గోవర్, గ్రాహమ్ గూచ్, గ్రేమ్ స్మీత్ లు ఈ మైలురాయిని సాధించారు.





# 4వ టెస్ట్ మ్యాచ్ డ్రా..!!

### అద్భుతంగా పోరాడిన టీమిండియా

### జడేజా, సుందర్ సెంచరీలు

భారత్, ఇంగ్లండ్ మధ్య జరిగిన 4వ టెస్ట్ డ్రాగా ముగిసింది. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ సెంచరీలు చేసి భారత్ ను గండంలో నుంచి గట్టెక్కించారు. కెప్టెన్ శుభ్ మన్ గిల్ కూడా సెంచరీ చేశాడు. కేఎల్ రాహుల్ సెంచరీ చేసే అవకాశాన్ని వదులుకున్నాడు. తొలి ఇన్నింగ్స్ లో భారత్ 358 పరుగులు చేయగా ఇంగ్లండ్ 669 పరుగులకు ఆలౌట్ అయ్యింది. రెండో ఇన్నింగ్స్ లో భారత్ 455 పరుగులు 4 వికెట్లు. సుందర్ సెంచరీ చేసిన తర్వాత మ్యాచ్ డ్రాగా ముగిసినట్లు అంపైర్లు ప్రకటించారు. మ్యాచ్ ఫలితం తేలే ఛాన్స్ లేకపోవడంతో 10 ఓవర్లు మిగిలి ఉండగానే మ్యాచ్ ను డ్రాగా ముగించేందుకు ఇరుజట్లు అంగీకరించాయి. ఇంగ్లాండ్‌తో జరిగిన నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లో రవీంద్ర జడేజా మంచి బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. ఒకానొక సమయంలో శుభ్‌మన్ గిల్, కెఎల్ రాహుల్ వికెట్లు కోల్పోయిన తర్వాత భారత జట్టు ఇబ్బందుల్లో పడింది. కానీ జడేజా తన అద్భుతమైన బ్యాటింగ్‌తో జట్టును ఇబ్బందుల నుండి బయటపెట్టాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన నాల్గవ టెస్ట్ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో బలమైన బ్యాటింగ్‌తో జడేజా సెంచరీ చేశాడు. ఇది అతని టెస్ట్ కెరీర్‌లో 5వ సెంచరీ. ఇంగ్లాండ్‌లో టెస్ట్ క్రికెట్‌లో 6వ నంబర్ లేదా అంతకంటే తక్కువ స్థానంలో బ్యాటింగ్ చేస్తూ రెండు సెంచరీలు చేసిన మొదటి భారతీయుడు జడేజా నిలిచారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత బ్యాట్స్‌మెన్ బాగానే ఆరంభించారు కానీ దానిని పెద్ద స్కోర్‌లుగా మార్చడంలో విఫలమయ్యారు. భారత్ తరపున సాయి సుదర్శన్ అత్యధికంగా 61 పరుగులు చేశాడు. అతనితో పాటు యశస్వి జైస్వాల్ (58 పరుగులు), రిషబ్ పంత్ (54 పరుగులు) కూడా అర్ధ సెంచరీలు సాధించారు. తరువాత శార్దూల్ ఠాకూర్ 41 పరుగులు సాధించారు. ఈ ఆటగాళ్ల కారణంగానే జట్టు 358 పరుగుల స్కోరును చేరుకోగలిగింది. ఇంగ్లాండ్ తరపున బెన్ స్టోక్స్ అత్యధికంగా ఐదు వికెట్లు పడగొట్టాడు. జోఫ్రా ఆర్చర్ మూడు వికెట్లు తీసుకున్నాడు. ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు బ్యాట్స్‌మెన్ చాలా బాగా రాణించారు. ఆ జట్టు ఓపెనర్లు జాక్ క్రాలీ (84 పరుగులు), బెన్ డకెట్ (94 పరుగులు) మొదటి వికెట్‌కు 166 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకుని భారీ స్కోరుకు పునాది వేశారు. దీని తర్వాత జో రూట్, బెన్ స్టోక్స్ తమ అద్భుతమైన బ్యాటింగ్‌తో ఇంగ్లాండ్‌ను నడిపించారు. ఇద్దరూ బ్యాట్స్‌మెన్ సెంచరీలు సాధించారు. రూట్ 150 పరుగులు చేయగా, స్టోక్స్ 141 పరుగులు చేశాడు. చివరికి, బ్రైడాన్ కార్స్ 47 పరుగులు అందించాడు. ఈ ఆటగాళ్ల కారణంగానే ఇంగ్లాండ్ జట్టు 669 పరుగులు చేయగలిగింది.

**సంక్షిప్త స్కోర్లు:**
**భారత్ తొలి ఇన్నింగ్స్ 358 ఆలౌట్( సాయి సుదర్శన్ 61, బెన్ స్టోక్స్ 5/72)**
**ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 669 ఆలౌట్(జోరూట్ 150, బెన్ స్టోక్స్ 141, జడేజా 4/143)**
**భారత్ రెండో ఇన్నింగ్స్: 425/4 (శుభ్‌మన్ గిల్ 103, జడేజా 107ని, సుందర్ 101ని, క్రిస్ వోక్స్ 2/67)**

## రాహుల్, గిల్ అరుదైన ఘనత

**టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఓపెనర్ కెఎల్ రాహుల్ నాల్గవ టెస్ట్ నాల్గో రోజున 174 పరుగుల భాగస్వామ్యంతో జట్టును కష్టాల నుండి గట్టెక్కించారు. అసలే 311 పరుగుల ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్ మొదటి ఓవర్లోనే భారత్ ఓపెనర్ జైస్వాల్ తో పాటు వన్ డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ వికెట్లు పడగొట్టింది. ఆ తరువాత రాహుల్, గిల్ తమ బ్యాటింగ్ తో గత 55 సంవత్సరాలలో అరుదైన ఘనత సాధించారు.**

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో కెఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ 500 కంటే ఎక్కువ పరుగులు చేశారు. 55 సంవత్సరాల తర్వాత విదేశీ గడ్డపై ఒక టెస్ట్ సిరీస్‌లో ఇద్దరు భారత బ్యాటర్లు 500 కంటే ఎక్కువ పరుగులు చేయడం ఇదే మొదటిసారి. సునీల్ గవాస్కర్, దిలీప్ సర్దేశాయ్ 1970-71లో చివరిసారిగా ఈ ఘనత సాధించారు.మొదటి ఇన్నింగ్స్‌లో 311 పరుగుల వెనుకబడిన టీమిండియా రెండవ ఇన్నింగ్స్‌లో చాలా పేలవంగా ప్రారంభించింది. తొలి ఓవర్లోనే ఇంగ్లాండ్ బౌలర్ క్రిస్ వోక్స్ డబుల్ షాకిచ్చాడు. క్రిస్ వోక్స్ మొదటి ఓవర్ నాల్గవ బంతికి యశస్వి జైస్వాల్ (0)ను, ఐదవ బంతికి సాయి సుదర్శన్ (0)ను ఔట్ చేశాడు. కానీ ఆ తర్వాత నాలుగో రోజు ఆట ముగిసే వరకు రాహుల్, గిల్ మరో వికెట్ పడకుండా చూసుకుంటేనే పరుగులు రాబట్టారు. కెఎల్ రాహుల్ 210 బంతులు ఎదుర్కొని 87 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. భారత కెప్టెన్ గిల్ 167 బంతులు ఎదుర్కొని 78 పరుగులతో నాటౌట్ గా ఉన్నాడు. నాల్గో టెస్ట్ చివరి రోజు ఆటలో వీరు సెంచరీలను పూర్తి చేయవచ్చు. భారత్ ఇప్పుడు ఈ మ్యాచ్ గెలవకపోవచ్చు, కానీ ఓటమి నుంచి తప్పించుకోవడానికి బెస్ట్ బ్యాటింగ్ చేయాలి. దాంతో నాల్గో టెస్టును డ్రాగా ముగించవచ్చు.ఇంగ్లాండ్‌లో ఒక టెస్ట్ సిరీస్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన కెఎల్ రాహుల్ భారత్ తరపున ఈ ఘనత సాధించిన రెండవ ఓపెనర్ అయ్యాడు. గతంలో సునీల్ గవాస్కర్ ఈ ఘనత సాధించాడు. రాహుల్ ఈ సిరీస్‌లో తన 3వ సెంచరీ దిశగా వెళు న్నాడు. అతను మొదటి టెస్ట్ రెండవ ఇన్నింగ్స్‌లో, మూడవ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో సెంచరీలు చేశాడు. సిరీస్ లో రాహుల్ ఇప్పటివరకు 508 పరుగులు చేశాడు.ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారతీయ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ 46 సంవత్సరాల నాటి రికార్డును బద్దలు కొట్టడానికి దగ్గరగా ఉన్నాడు. గిల్ ప్రస్తుతానికి 697 పరుగులు చేశాడు, ఈ జాబితాలో సునీల్ గవాస్కర్ మొదటి స్థానంలో ఉన్నాడు. గవాస్కర్ 1978లో 732 పరుగులు చేశాడు. గిల్ తన ఇన్నింగ్స్‌లో మరో 36 పరుగులు జోడిస్తే 47 సంవత్సరాల నాటి గవాస్కర్ రికార్డును బద్దలు కొట్టవచ్చు.రాహుల్, గిల్ ఈరోజు మూడవ వికెట్‌కు అతిపెద్ద భాగస్వామ్యం విషయంలో సచిన్, సౌరవ్ గంగూలీలను అధిగమించే అవకాశం ఉంది. 3వ వికెట్‌కు అతిపెద్ద భాగస్వామ్యం చేసిన భారత జోడీ సచిన్ టెండూల్కర్, వీరేంద్ర సెహ్వాగ్, వీరు 2004లో 336 పరుగులు చేశారు. ఈ జాబితాలో ఐదవ స్థానంలో టెండూల్కర్, గంగూలీ ఉన్నారు, వీరు 1996లో 255 పరుగులు జోడించారు. గిల్, రాహుల్ ఆట తీరును చూస్తుంటే, ఈరోజు సచిన్, గంగూలీ రికార్డులను అధిగమించే అవకాశం ఉంది.



## ఇంగ్లాండ్ పేసర్‌పై టాంపరింగ్ ఆరోపణలు

మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలా భారత్-ఇంగ్లాండ్ మధ్య నాలుగో టెస్టు హోరాహోరీగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్‌కు భారీ స్కోర్ ఇచ్చుకున్న టీమ్ఇండియా మ్యాచ్‌ను కనీసం డ్రా చేసుకునేందుకు పోరాడుతోంది. అయితే ఐదో రోజు ఆటలో షాకింగ్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో ఇంగ్లాండ్ పేసర్ బ్రైడన్ కార్స్ బంతిని ట్యాంపర్ చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ వీడియో చూసిన టీమ్ఇండియా అభిమానులు కార్స్ బాల్ ట్యాంపరింగ్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. కార్స్ ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో తన దగ్గరకు బంతి దూసుకొచ్చింది. అయితే ఆ బంతిని చేతితో కాకుండా కార్స్ తన షూ (స్పైక్)తో దానిని నొక్కుతున్నట్లు కనిపిస్తుంది. ఇది క్లియర్‌గా వీడియోలో కనిపిస్తుంది. దీంతో భారత్ ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. అలా బంతిని షూతో తొక్కడం నిబంధనలు విరుద్ధం అని కామెంట్లు పెడుతున్నారు. దీనిపై టీమ్ఇండియా మేనేజ్‌మెంట్ అభ్యంతరం తెలపాలని, అలాగే ఇంగ్లీష్ ప్లేయర్ల చీటింగ్ గేమ్‌కు మనోళ్లు దీటుగా బదులివ్వాలని ఆశిస్తున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం వల్ల నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. 'ఇంగ్లీష్ జట్టు బాల్ ట్యాంపరింగ్ చేస్తుందా?' అని ఓ నెటిజన్ రాశారు. దీనిపై %×జజ% స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మరొకరు కామెంట్ చేశారు. మరోవైపు 'ఇంగ్లాండ్ బాల్ టాంపరింగ్ చేసినట్లు క్లియర్ గా కనిపిస్తుంది. ఇలాంటి చీటర్లకు గిల్ దీటుగా సమాధానం చెప్పాడు. వెల్ డన్' అని పోస్ట్ షేర్ చేశాడు. ఓవరాల్‌గా ఇంగ్లీష్ జట్టు కావాలనే బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిందని భారత్ అభిమానులు ఆరోపిస్తున్నారు. అయితే కార్స్ ఉద్దేశపూర్వంగానే బంతిని షూ తో తొక్కాడా లేదా అది అనుకోకుండా జరిగిందో తెలీదు. మరోవైపు దీనిపై %×జజ%, బీసీసీఐ ఎలాంటి చర్యలు తీసుకుంటాయో వేచి



చూడాలి.కాగా, ఈ మ్యాచ్‌లో భారత్ డ్రా కోసం పోరాడుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులు చేసింది. అనంతరం ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 669 పరుగుల భారీ స్కోర్ చేసింది. దీంతో 311 పరుగుల వెనుకంజలో టీమ్ఇండియా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది. ఈ దశలో సున్నాకే రెండు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (0), సాయి సుదర్శన్ (0) ఇద్దరూ వరుస బంతుల్లో ఔట్ అయ్యారు. ఈ దశలో రాహుల్- శుభ్‌మన్ గిల్ అద్భుతంగా పోరాడారు. 188 పరుగుల భాగస్వామ్యంతో భారత్‌ను మంచి స్థితిలో నిలబెట్టారు. రాహుల్ (90) సెంచరీ మిస్ చేసుకున్నాడు. స్టోక్స్ బౌలింగ్ లో రాహుల్ ఎల్‌బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. గిల్ మాత్రం సెంచరీ పూర్తి చేశాడు. అతడు 103 పరుగులతో రాణించాడు. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో గిల్ వెనుదిరిగాడు. ఆ తర్వాత వాషింగ్టన్ సుందర్- రవీంద్ర జడేజా అద్భుతంగా ఆడుతున్నారు. ఈ ఇద్దరూ చెరో హాఫ్ సెంచరీ పూర్తి చేసి వికెట్ పడకుండా పోరాడుతున్నారు. ఈ మ్యాచ్ ను డ్రాగా ముగించాలంటే భారత్ ఇంకో 38 ఓవర్లు పోరాడాలి. అటు ఇంగ్లాండ్ నెగ్గడానికి మరో 6 వికెట్లు పడగొట్టాలి.

# జడేజా, వాషింగ్టన్ సుందర్ అసాధారణ ప్రదర్శన

### వారి ఇద్దరి వల్లే గెలిచే మ్యాచ్‌లో ఓడాం ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ వెల్లడి

రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అసాధారణ ప్రదర్శనతోనే గెలిచే మ్యాచ్‌లో ఓడామని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. ఇంగ్లండ్, భారత్ మధ్య మాంచెస్టర్ వేదికగా ఆదివారం ముగిసిన నాలుగో టెస్ట్ డ్రాగా ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో 331 పరుగుల భారీ ఆధిక్యాన్ని అందుకొని కూడా ఇంగ్లండ్ విజయాన్నందుకోలేకపోయింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన బెన్ స్టోక్స్..ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ మ్యాచ్ డ్రా క్రెడిట్ జడేజా, సుందర్‌దేనని చెప్పిన స్టోక్స్.. వారిని ఎంత ప్రశంసించినా తక్కువేనన్నాడు. వ్యక్తిగత ప్రదర్శన కంటే జట్టు విజయం ముఖ్యమని చెప్పాడు. 'ఒక ఆల్‌రౌండర్‌గా ఎంత బాగా ఆడారనేది మ్యాచ్ ఫలితం ద్వారానే అంచనా వేస్తాం. నిజం చెప్పాలంటే ఈ మ్యాచ్‌లో మేం గెలిచి ఉంటే నా వ్యక్తిగత ప్రదర్శనకు విలువ దక్కేది. జట్టు విజయం కోసం ఏం చేయడానికి సిద్ధంగా ఉండాలని మా ఆటగాళ్లకు చెప్పాను. నేను అదే చేశాను. బౌలింగ్, ఫీల్డింగ్‌లో నిరంతరం శ్రమించడం చాలా కఠినమైన పని. నా శరీరం కూడా చాలా అలసిపోయింది. ఆట సాగే కొద్దీ వికెట్ బ్యాటింగ్‌కు మరింత అనుకూలంగా మారింది.కుడిచేతి వాటం బ్యాటర్లకు అనూహ్య బౌన్స్ కొంత ఇబ్బంది పెట్టినా.. ఎడమచేతి వాటం బ్యాటర్లు మాత్రం ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆడారు. వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. వారి ఆటను ఎంత కొనియాడిన తక్కువే. ఈ మ్యాచ్ డ్రా క్రెడిట్ వీరిదే. మా తొలి ఇన్నింగ్స్‌లో బెన్ డకెట్, క్రాలీ భాగస్వామ్యం జట్టుకు గట్టి పునాది వేసింది. ఈ సిరీస్ ఇప్పటి వరకు హోరాహోరీగా సాగింది. ఇరు జట్లు ఒకరిపై ఒకరు ఆధిపత్యం చెలాయించాయి. నిజం చెప్పాలంటే ఇరు జట్లు నాణ్యమైన క్రికెట్ ఆడాయి. ప్రతికూల పరిస్థితుల్లోనూ భారత్ అద్భుతంగా ఆడి వారి సత్తాను చూపెట్టింది. ఈ మ్యాచ్‌లో గెలిచేందుకు మేం ప్రతీది ప్రయత్నించాం. కానీ వారు ఆఖరి వరకు ఒత్తిడిని తట్టుకొని అద్భుతంగా పోరాడారు.ఒత్తిడిని అధిగమించేందుకు టీమిండియా చేయాల్సిన హార్డ్ వర్క్ మొత్తం చేసింది. జడేజా, సుందర్ అద్భుతమైన బ్యాటింగ్‌తో సెంచరీల దిశగా సాగారు. సెంచరీలు పూర్తి చేయాలనుకున్నారు. నేను నా ఫాస్ట్ బౌలర్లతో రిస్క్ చేయాలనుకోలేదు. అందుకే డ్రా కోసం షేక్ హ్యాండ్ ఇవ్వాలని అడిగాను. అప్పటికే డాసన్ కూడా చాలా ఓవర్లు వేసాడు. ఆఖరి మ్యాచ్‌కు ముందు బౌలర్లు గాయాల బారిన పడకుండా కాపాడుకోవడం నా బాధ్యత. అందుకే పార్ట్ టైమ్ బౌలర్లతో బౌలింగ్ చేయించాను.'అని బెన్ స్టోక్స్ చెప్పుకొచ్చాడు.రవీంద్ర జడేజా(185 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 107 నాటౌట్), వాషింగ్టన్ సుందర్(206 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 101 నాటౌట్) అజేయ శతకాలతో చెలరేగడంతో ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌ను టీమిండియా డ్రా చేసుకుంది. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు అజేయంగా 203 పరుగులు జోడించారు. దాంతో 174/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన టీమిండియా మ్యాచ్ ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 145 ఓవర్లలో 4 వికెట్లకు 430 పరుగులు చేసింది.





# ఘనంగా 'కింగ్‌డమ్' ట్రైలర్ ఆవిష్కరణ వేడుక

## ట్రైలర్ తో 'కింగ్‌డమ్'పై అంచనాలు తారాస్థాయికి

### వెంకన్న స్వామి దయ, ప్రేక్షకుల ఆశీస్సులతో 'కింగ్‌డమ్' చిత్రంతో ఘన విజయం సాధిస్తాను : కథానాయకుడు విజయ్ దేవరకొండ

తెలుగులో రూపొందుతోన్న భారీ చిత్రాల్లో 'కింగ్‌డమ్' ఒకటి. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కింగ్‌డమ్'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది.

శనివారం(జూలై 26) సాయంత్రం తిరుపతిలోని నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్స్ లో 'కింగ్‌డమ్' ట్రైలర్ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. విజయ్ దేవరకొండ ఖాతాలో మరో ఘన విజయం చేరనుందనే భరోసాను ఈ ట్రైలర్ ఇస్తోంది.

'కింగ్‌డమ్' ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, "గత సంవత్సర కాలంగా 'కింగ్‌డమ్' గురించి ఆలోచిస్తున్నాను. నాకు ఒక్కటే అనిపిస్తుంది. మన తిరుపతి ఏడుకొండల వెంకన్న స్వామి నా పక్కనుండి నడిపిస్తే.. చాలా పెద్దోడిని అయిపోతాను. ఎప్పటిలాగే ఈ సినిమాకి కూడా కోసం ప్రాణం పెట్టి పనిచేశాను. దర్శకుడు గౌతమ్, సంగీత దర్శకుడు అనిరుధ్, నిర్మాత నాగవంశీ గారు, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే అందరూ కూడా ప్రాణం పెట్టి పనిచేశారు. ఇప్పటికీ పనిచేస్తూనే ఉన్నారు. ఆ వెంకన్న స్వామి దయ, మీ అందరి ఆశీస్సులు ఉంటే.. ఈ సినిమాతో ఘన విజయం సాధిస్తాను. జూలై 31న థియేటర్లలో కలుద్దాం." అన్నారు.

కథానాయిక భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ, "నేను చేసింది ఒక్క సినిమానే అయినా.. మీరు నా మీద చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు. దర్శకుడు గౌతమ్ గారు 'కింగ్‌డమ్' సినిమాని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. విజయ్ దేవరకొండ గారికి తన వర్క్ పట్ల ఎంతో డెడికేషన్ ఉంటుంది. ఈ సినిమా కోసం విజయ్ పడిన కష్టాన్ని త్వరలో ప్రేక్షకులు స్క్రీన్ పై చూడబోతున్నారు. అనిరుధ్ గారు అద్భుతమైన సంగీతం అందించారు. నాగవంశీ గారు ఒకే సమయంలో ఎన్నో సినిమాలు నిర్మిస్తున్నా.. ప్రతి సినిమాపై ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. జూలై 31న విడుదలవుతున్న 'కింగ్‌డమ్' మీ అందరికీ నచ్చుతుందని, మీ హృదయం లోపల నేను స్థానాన్ని సంపాదిస్తానని ఆశిస్తున్నాను." అన్నారు.

నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "ఈ 'కింగ్‌డమ్' సినిమా మా రెండున్నరేళ్ల కష్టం. నేను, గౌతమ్ 2018లో జెర్సీ సినిమా చేసి జాతీయ అవార్డు అందుకున్నాం. ఆ తర్వాత గౌతమ్ ఐదేళ్ళ నుంచి కష్టపడి రాసిన కథ ఇది. రెండున్నరేళ్ల నుంచి ప్రొడక్షన్ లో ఉంది. తెలుగు ప్రేక్షకులకు ఒక కొత్త రకమైన యాక్షన్ గ్యాంగ్ స్టర్ సినిమాని చూపించబోతున్నాము. మీరు ట్రైలర్ లో చూసింది శాంపిల్ మాత్రమే. విజయ్ దేవరకొండ గారి అభిమానులు గత నాలుగైదు సంవత్సరాలలో ఏం మిస్ అయ్యారో.. ఆ ఇంటెన్సిటీ ఈ సినిమాలో ఖచ్చితంగా కనిపిస్తుంది. అర్జున్ రెడ్డి సినిమాలో విజయ్ గారి కళ్ళలో ఏ ఇంటెన్సిటీ చూశారో.. అది ఇందులో ఉంటుంది. విజయ్ గారి కోసం నేను, గౌతమ్ 100 శాతం ఎఫర్ట్ పెట్టి.. మంచి అవుట్ పుట్ ఇవ్వడానికి ప్రయత్నం చేశాము. జూలై 31 విడుదలవుతున్న ఈ సినిమాని అందరూ థియేటర్లకు వచ్చి ఆదరిస్తారని కోరుకుంటున్నాను."

'కింగ్‌డమ్' కథ చాలా బలంగా, అద్భుతంగా ఉందని ట్రైలర్ తో స్పష్టమైంది. కేవలం యాక్షన్ తో నిండి ఉండటమే కాకుండా.. పాత్రల మధ్య బంధాన్ని చూపించే బలమైన భావోద్వేగాలను కలిగి ఉంది. సూరిగా విజయ్, శివగా సత్యదేవ్ కనిపిస్తున్నారు. ఆ పాత్రల మధ్య సన్నివేశాలు కట్టిపడేస్తున్నాయి. ఇవి లోతైన మరియు అర్థవంతమైన అనుభూతిని ఇస్తున్నాయి. మొత్తానికి బలమైన భావోద్వేగాలతో నిండిన అద్భుతమైన కథను 'కింగ్‌డమ్'లో చూడబోతున్నామని ట్రైలర్ తో అర్థమవుతోంది.

విజయ్ దేవరకొండ తన అద్భుతమైన నటన, స్క్రీన్ ప్రజెన్స్ తో గత కొద్ది సంవత్సరాలుగా ప్రేక్షకుల హృదయాల్లో తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా భావోద్వేగాలను పండించడంలో ఆయన దిట్ట. ఇప్పుడు 'కింగ్‌డమ్' ట్రైలర్ వెండితెరపై విజయ్ అందించే గొప్ప విందును ప్రతిబింబిస్తుంది.

ప్రతిభగల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి 'కింగ్‌డమ్' కోసం అద్భుతమైన కథను ఎంచుకొని, ఆ కథను అంతే అద్భుతంగా తెరపైకి తీసుకువచ్చారు. బలమైన నాటకీయతను, భావోద్వేగ క్షణాలతో మిళితం చేస్తూ కథను చెప్పడం గౌతమ్ శైలి. 'కింగ్‌డమ్'లోనూ తనదైన శైలిని చూపిస్తున్నారు. జోమోన్ టి. జాన్, గిరీష్ గంగాధరన్ లు తమ కెమెరా పనితనంతో ప్రతి ఫ్రేమ్ ను అందంగా, అర్థవంతంగా చూపించారు. ఎడిటర్ నవీన్ నూలి తన పనితీరుతో ట్రైలర్‌ను మరింత శక్తివంతంగా మరియు ఆకర్షణీయంగా మలిచారు. ఇప్పటికే 'హృదయం లోపల', 'అన్నా అంటేనే' గీతాలతో ఆకట్టుకున్న సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్.. ట్రైలర్ లో అద్భుతమైన నేపథ్య సంగీతంతో ప్రతి సన్నివేశాన్ని మరో స్థాయికి తీసుకువెళ్ళారు. ట్రైలర్ తో 'కింగ్‌డమ్'పై అంచనాలు రెట్టింపు అయ్యాయి. జూలై 31న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలవుతోన్న ఈ చిత్రం సంచలన విజయం సాధిస్తుందనే నమ్మకం అన్ని వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# అభినయ కృష్ణ, మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ 'కామాఖ్య' గ్రాండ్ గా లాంచ్

సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రల్లో అభినయ కృష్ణ దర్శకత్వంలో రూపొందనున్న థ్రిల్లింగ్ 'కామాఖ్య'. మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ PVT LTD బ్యానర్ పై వద్దేపల్లి శ్రీ వాణీనాథ్, యశ్వంత్ రాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఈ రోజు ఈ సినిమా లాంచింగ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. సినిమా ప్రారంభోత్సవానికి మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. ఈ వేడుకలో మూవీ టీం అందరూ పాల్గొన్నారు. డైరెక్టర్ అభినయ కృష్ణ ఈ సినిమా కోసం మిస్టీరియస్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ యూనిక్ కథని సిద్ధం చేశారు. ఈ చిత్రంలో ఆనంద్, శరణ్య ప్రదీప్,వైష్ణవ్, ధనరాజ్, రాఘవ, ఐశ్వర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ చిత్రానికి గ్యాని సంగీతం అందిస్తున్నారు. రమేష్ కుశేందర్ రెడ్డి డీవోపీగా వర్క్ చేస్తున్నారు. భూపతి యాదగిరి ఆర్ట్ డైరెక్టర్.ఈచిత్రానికి సంబధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.



# ఆద్యంతం ఆకట్టుకునేలా ZEE5 ఒరిజినల్ సిరీస్ 'మోతెవరి లవ్ స్టోరీ' ట్రైలర్

భారతదేశంలో అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అయిన ZEE5లో ఓ అచ్చమైన, స్వచ్ఛమైన తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో 'మోతెవరి లవ్ స్టోరీ' అనే సిరీస్ రాబోతోంది. అనిల్ గీలా, వర్షిణి రెడ్డి జున్నుతుల ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్‌ను శివ కృష్ణ బుర్రా రూపొందించారు. ఈ విలేజ్ కామెడీ, లవ్ సిరీస్ అందరినీ ఆకట్టుకునేందుకు ఆగస్ట్ 8న జీ5లో స్ట్రీమింగ్ కాబోతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్ అందరినీ మెప్పించింది. ఇక తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను ఆదివారం నాడు తరుణ్ భాస్కర్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు.




'ఇగో ఇదే మా ఊరు.. ఆరె పల్లి.. ఊరుఊరుకో మోతెవరి ఉన్నట్టు.. మా ఊరికి ఓ మోతెవరి ఉన్నడు..' అంటూ ప్రియదర్శి వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైన ట్రైలర్ ఆద్యంతం వినోదభరితంగా సాగింది. హీరో అనిల్ పరిచయం, హీరోయిన్ వర్షిణితో లవ్ ట్రాక్, ఊర్లోని పెద్దలు, భూ సమస్య, ప్రేమ వంటి అంశాలతో ట్రైలర్‌ను చక్కగా కట్ చేశారు. ఈ ట్రైలర్‌ను చూస్తుంటే ఈ సిరీస్‌ను ఆద్యంతం వినోద భరితంగా మలిచారని అర్థం అవుతోంది. 'పర్శిగాడం టేనే పర్‌ఫెక్ట్', 'ఉశికే ఉడికించుడే' అనే డైలాగ్స్ నవ్వులు పూయించేలా ఉన్నాయి. 'అమ్మాయిలు భలేగా ఉంటరే.. మోసాన్ని కూడా ముద్దుగ చెప్తరే' అంటూ సాగే డైలాగ్ ఎమోషనల్ డెప్త్‌ను కూడా చూపిస్తోంది. ఆగస్ట్ 8న ఈ సిరీస్ అందరినీ అలరించేందుకు రాబోతోంది.

ఈ సిరీస్‌కు చరణ్ అర్జున్ సంగీతాన్ని అందించగా.. శ్రీకాంత్ అరుపుల కెమెరామెన్‌గా పని చేశారు. మధుర శ్రీధర్, శ్రీరామ్ శ్రీకాంత్ సంయుక్తంగా నిర్మించిన ఈ సిరీస్‌లో అనిల్ గీలా, వర్షిణి, మురళీధర్, సదానందం, సుజాత వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు.

# రష్మిక మందన్న, రవీంద్ర పుల్లె, అన్‌ఫార్ములా ఫిల్మ్స్ పాన్ ఇండియా ఫిల్మ్ మైసా గ్రాండ్‌గా లాంచ్


నేషనల్ క్రష్ రష్మిక మందన్న రవీంద్ర పుల్లె డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్న 'మైసా' అనే పవర్‌ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తో రాబోతున్నారు. ఈ చిత్రం ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో బజ్‌ను సృష్టించింది. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ మైసాను భారీ బడ్జెట్‌తో పాన్-ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మైసా ఈ రోజు పూజా కార్యక్రమంతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. దీనికి కోర్ టీం హాజరయ్యారు.



సురేష్ బాబు క్లాప్ కొట్టారు. రవి కిరణ్ కోలా కెమెరా స్విచ్ ఆన్ చేశారు. స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేసిన హను రాఘవపూడి ముహూర్తపు షాట్‌కు గౌరవ దర్శకత్వం చేశారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ రేపు హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది. మొదటి షెడ్యూల్‌లో రష్మిక టీంలో జాయిన్ కానుంది. మైసా గోండ్ తెగల బ్యాక్ డ్రాప్ లో హై-ఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా ఉండబోతోంది. రష్మిక మందన్న ఇంతకుముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవాతర్ లో కనిపిస్తుంది. ఈ చిత్రానికి సూర్య 'రెట్రో' సినిమాకి పని చేసిన శ్రేయాస్ పి కృష్ణ డీవోపీగా పని చేస్తున్నారు. యాక్షన్ ని 'కల్కి 2898 ఏ డీ' ఫేమ్ ఆండి లాంగ్ డిజైన్ చేస్తున్నారు. మిగతా టెక్నిషియన్స్ విషయంలో సర్ప్రైజెస్ వుంటాయి. మొదటగా మ్యూజిక్ డైరెక్టర్ ఎవరో రివీల్ చేయబోతున్నారు. మరిన్ని ఎక్సైటింగ్ అప్‌డేట్స్ రానున్నాయి.

# గర్ల్‌ఫ్రెండ్‌తో గడపాలన్నదే కోరిక

కింగ్డమ్ విడుదల నేపథ్యంలో విజయ్ దేవరకొండ బిజీగా ఉన్నారు. తన గర్ల్‌ఫ్రెండ్ కోసం ఎక్కువ సమయం కేటాయించాలనుందన్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్న విజయ్ తన ఆశలన్నీ 'కింగ్డమ్' పైనే పెట్టు-కున్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో వరుస ప్రచారాల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. మానవ సంబంధాలు ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమైనవి. గత రెండేళ్లలోనే నాకు వీటి విలువ తెలిసొచ్చింది. గత రెండు, మూడేళ్లుగా నేను జీవించిన విధానం నాకే నచ్చలేదు. కుటుంబంతో కలిసి సమయాన్ని గడపలేదు. అమ్మానాన్న, స్నేహితులు, గర్ల్‌ఫ్రెండ్ ఎవరికీ సమయాన్ని కేటాయించలేదు. ఈ విషయాన్ని నాకు నేనే ఒకరోజు గ్రహించాను. అప్పటినుంచి నా పద్ధతి మార్చుకున్నాను. ఇప్పుడు నా వాళ్ల కోసం సమయాన్ని వెచ్చిస్తున్నాను. వాళ్లందరితో కలిసి విలువైన -టైమ్‌ను ఆస్వాదిస్తున్నాను' అని తెలిపారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా విజయ్ చెప్పిన గర్ల్‌ఫ్రెండ్ ఎవరంటూ మరోసారి చర్చ మొదలైంది. ఇక స్టార్ హీరోయిన్ రష్మిక, విజయ్ రిలేషన్‌లో ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఇదే ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండ తన డ్రెస్సింగ్ స్టైల్ గురించి ప్రస్తావించారు. తనకు సౌకర్యంగా ఉండే దుస్తులు వేసుకుంటానని అన్నారు. ఎలాంటి డ్రెస్ వేసుకున్నా దాన్ని ఎంజాయ్ చేస్తానని చెప్పారు. ఇక 'కింగ్డమ్' జులై 31న ప్రేక్షకుల ముందుకురానుంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. సత్యదేవ్ కీలక పాత్ర పోషించారు. జులై 28న దీని ప్రీరిలీజ్ ఈవెంట్ జరగనుంది.



# పూజా కార్యక్రమాలతో వరుణ్ సందేశ్ హీరోగా నూతన చిత్రం 'వన్ వే టికెట్' ఘనంగా ప్రారంభం

డిఫరెంట్ ప్రాజెక్ట్‌లతో, విభిన్నమైన కంటెంట్‌తో వరుణ్ సందేశ్ నిత్యం ప్రేక్షకుల్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం వరుణ్ సందేశ్ హీరోగా 'వన్ వే టికెట్' అనే కొత్త చిత్రాన్ని ప్రారంభించారు. శ్రీ పద్మ ఫిల్మ్స్, రంగస్థలం మూవీ మేకర్స్ సంయుక్తంగా ఈ మూవీని జొరిగే శ్రీనివాసరావు నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు ఏ. పళని స్వామి దర్శకత్వం వహిస్తున్నారు.

వరుణ్ సందేశ్, కుష్బూ చౌదరి హీరో హీరోయిన్లుగా తెరకెక్కనున్న ఈ మూవీ పూజా కార్యక్రమాలు ఆదివారం (జూలై 27) నాడు ఘనంగా జరిగాయి. ఈ చిత్ర ప్రారంభోత్సవ వేడుకకు వచ్చిన ముఖ్య అతిథులు ప్రముఖ నిర్మాతలు సి. కళ్యాణ్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టగా, హర్షిత్ రెడ్డి స్క్రిప్ట్ అందజేశారు. దర్శక, నిర్మాత త్రినాధరావు నక్కిన తొలి సన్నివేశానికి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమానికి టీ ఎస్ రావు అతిథిగా విచ్చేశారు. అనంతరం..

త్రినాధరావు నక్కిన మాట్లాడుతూ .. 'మా వరుణ్ సందేశ్ చిత్ర ప్రారంభోత్సవానికి రావడం నాకు ఆనందంగా ఉంటుంది. వరుణ్ సందేశ్ వైభోగం ఒకప్పుడు నేను చాలా చూశాను. మా డార్లింగ్ వరుణ్ సందేశ్‌కు ఓ హిట్ అవ్వాలన్నదే నా కల. ఈ 'టికెట్' మూవీ పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

వరుణ్ సందేశ్ మాట్లాడుతూ .. ''వన్ వే టికెట్' టైటిల్ విన్న వెంటనే నాకు కొత్తగా అనిపించింది. పళని గారు చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. శ్రీనివాసరావు గారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నేను ఇందులో కొత్త పాత్రను పోషించబోతోన్నాను. ఈ స్క్రిప్ట్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. మా సినిమాకు కార్తీక్ మంచి మెలోడీస్ ఇవ్వబోతోన్నారు. త్వరలోనే షూటింగ్ ప్రారంభించబోతోన్నాం. కుష్బూ, మనోజ్ ఈ చిత్రంలో ముఖ్య పాత్రల్ని పోషించనున్నారు. మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన త్రినాధరావు నక్కిన, సి. కళ్యాణ్, హర్షిత్ రెడ్డి, నిందా డైరెక్టర్ జగన్నాథ్ గారికి, టీ ఎస్ రావు గారికి థాంక్స్. అందరి ఆశీస్సులు మా సినిమాకు, టీంకు ఉండాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.



నిర్మాత శ్రీనివాసరావు మాట్లాడుతూ .. 'శ్రీ పద్మ ఫిల్మ్స్, రంగస్థలం మూవీ మేకర్స్ బ్యానర్లపై ఇది మా రెండో చిత్రం. ఈ మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన వారందరికీ థాంక్స్. వరుణ్ సందేశ్ హీరోగా ఈ మూవీని పళని స్వామి తెరకెక్కిస్తున్నారు. అందరూ మా చిత్రానికి ఆశీస్సులు అందించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

దర్శకుడు ఏ. పళని స్వామి మాట్లాడుతూ .. ''వన్ వే టికెట్' క్రైమ్, థ్రిల్లర్‌గా రాబోతోంది. చాలా మంచి స్క్రిప్ట్ కుదిరింది. వరుణ్ సందేశ్ హీరోగా శ్రీనివాసరావు గారు నిర్మిస్తున్నారు. మా మూవీ పూజా కార్యక్రమాలకు వచ్చిన వారందరికీ థాంక్స్' అని అన్నారు.

కుష్బూ చౌదరి మాట్లాడుతూ .. 'మా మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. వరుణ్ సందేశ్ గారితో పని చేయనుండటం ఆనందంగా ఉంది' అని అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ సాయి కార్తిక్ మాట్లాడుతూ .. 'ఈ మూవీ కథ చాలా అద్భుతంగా ఉండబోతోంది. తమిళ దర్శకుడు పళని ఈ మూవీని చాలా థ్రిల్లింగ్ మూమెంట్స్‌తో రూపొందించబోతోన్నారు. 13 ఏళ్ల తరువాత మళ్లీ వరుణ్ సందేశ్‌తో కలిసి పని చేస్తున్నాను. ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. నటుడు మనోజ్ మాట్లాడుతూ .. 'మా మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన వారందరికీ థాంక్స్. ఈ చిత్రం చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుంది. ప్రతీ పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.

నాకు ఈ అవకాశం ఇచ్చిన శ్రీనివాస్ గారికి, పళని గారికి థాంక్స్' అని అన్నారు. నటుడు సుధాకర్ మాట్లాడుతూ .. ''వన్ వే టికెట్' మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులందరికీ ధన్యవాదాలు. వరుణ్ సందేశ్ హీరోగా ఈ మూవీని శ్రీనివాసరావు నిర్మిస్తుండగా.. ఏ. పళని స్వామి తెరకెక్కించనున్నారు. ఈ చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు. ఈ చిత్రంలో మనోజ్ నందం, సుధాకర్ ముఖ్య పాత్రల్ని పోషించనున్నారు. ఈ మూవీకి కెమెరామెన్‌గా శ్రీనివాస్ బెజుగమ్, సంగీత దర్శకుడిగా కార్తిక్ పని చేయనున్నారు. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించారు. త్వరలోనే చిత్రానికి సంబంధించిన ఇతర విషయాల్ని ప్రకటించనున్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756